


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి: 04 సంచిక: 180 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 09 శుక్రవారం ఆగస్టు 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-



# కేసీఆర్ వ్యూహం ? ఏమిటో



అసెంబ్లీకి రాకపోవడానికి కారణం ఏంటీ ?

పలుమార్లు అధికార పక్షం కవ్వించినా చలించని కేసీఆర్

అధికార పక్షం అవమానిస్తోందంటున్న కేసీఆర్

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు తప్పదా..

సీఎం రేవంత్‌రెడ్డితోపాటు, కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు పదేపదే కేసీఆర్‌ను సభకు రప్పించాలని కవ్వించేలా విమర్శలు చేస్తున్నా.. ఆయన మాత్రం చలించలేదు. మరోవైపు కేసీఆర్ సభకు రావాల్సిన పని లేదని, ఆయన బదులుగా తాము సరిపోతామని మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు చెప్పుకుంటూ వస్తున్నారు. ఐతే తాను అసెంబ్లీలో అడుగుపెట్టకపోవడానికి కారణమేంటనేది ఇంతవరకు ఎక్కడా చెప్పలేదు కేసీఆర్. ఇక తాజాగా ఆయనను కలిసిన బీఆర్ఎస్ సభ్యుల వద్ద తాను అసెంబ్లీకి హాజరుకాకపోవడానికి అసలు కారణమేంటన్నది చెప్పారట. తాను పూర్తిగా అసెంబ్లీని బహిష్కరించలేదని? త్వరలోనే మళ్లీ అసెంబ్లీలో అడుగుపెడతానని తనను కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వివరించారట మాజీ సీఎం కేసీఆర్?.

ఎడిటర్ అనిల్ కుమార్ ఆగస్టు 8, తెలంగాణ రాజకీయాల్లో మాజీ సీఎం కేసీఆర్ పాత్ర చాలా కీలకం? పదేళ్ల పాటు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్? గత ఎన్నికల్లో ఓటమి తర్వాత కేవలం పార్టీ కార్యక్రమాలకు? తన ఫాం హౌస్‌కు మాత్రమే పరిమితమయ్యారనే వాదన ఉంది. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు అస్సలు హాజరుకావడం లేదు. ప్రస్తుత సభ కొలువుదీరిన తర్వాత ఈ 8 నెలల కాలంలో కేవలం రెండు సార్లు మాత్రమే శాసనసభలో అడుగుపెట్టారు కేసీఆర్. అందులోనూ ఒకసారి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయడానికి అసెంబ్లీకి రాగా, గత వారం జరిగిన బడ్జెట్ సమావేశాలకు మరోసారి వచ్చారు కేసీఆర్.సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు రాకపోవడంపై పొలిటికల్ సర్కిల్స్‌లో రకరకాల ప్రచారం జరుగుతోంది. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు, కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు పదేపదే కేసీఆర్‌ను సభకు రప్పించాలని కవ్వించేలా విమర్శలు చేస్తున్నా.. ఆయన మాత్రం చలించలేదు. మరోవైపు కేసీఆర్ సభకు రావాల్సిన పని లేదని, ఆయన బదులుగా తాము సరిపోతామని మాజీ మంత్రులు

మిగతా 2లో

## చరిత్ర సృష్టించిన భారత్..

52 ఏండ్లలో ఇదే తొలిసారి



విశ్వ క్రీడల్లో భారత పురుషుల హాకీ జట్టు అద్వితీయ విజయంతో కాంస్యం కొల్లగొట్టింది. 52 ఏండ్ల తర్వాత ఒలింపిక్స్‌లో వరుసగా రెండోసారి కంచు మోత మోగించింది.

2

## హైదరాబాద్‌కు చార్లెస్‌స్వాబ్

భారత్‌లో తొలి కేంద్రం

400 కోట్ల వివింట్ ఫార్మా కంపెనీ

వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు



2

## సుంకిశాల పాపం బీఆర్ఎస్‌దే

నిజాలను త్వరలోనే నిగ్గు తేల్చుతాం

విరిగిపడ్డ గోడపై విచారణకు ఆదేశం

మంత్రి పొన్నం ప్రభాకర్

నిజాలను త్వరలోనే నిగ్గు తేల్చుతాం విరిగిపడిన సుంకిశాల ప్రాజెక్టు గోడపై నిజాలను త్వరలోనే నిగ్గు తేల్చుతామని రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

2



## హైకోర్టు తీర్పుపై ఉత్కంఠ...

తీర్పును రిజర్వ్ చేసిన న్యాయస్థానం

ఫిరాయింపు ఎమ్మెల్యేలపై ఏ క్షణమైన తీర్పు వచ్చే అవకాశం

హైదరాబాద్, ఆగస్టు 8, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునేలా స్పీకర్‌కు ఆదేశాలివ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో జస్టిస్ విజయసేన్‌రెడ్డి బెంచ్ బుధవారం విచారణ చేపట్టింది. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై వచ్చిన ఫిర్యాదులను నిర్దిష్ట సమయంలోగా పరిష్కరించాలని స్పీకర్‌కు గడువు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తామని దీనిపై మీ వైఖరి చెప్పాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ప్రశ్నించింది. అయితే స్పీకర్‌కు కోర్టులు ఆదేశాలు జారీ చేయరాదన్నదే తమ వాదన అని అడ్వకేట్ జనరల్ వాదించారు. సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల విస్తృత ధర్మాసనం ఉత్తర్వుల ప్రకారం ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై పిటిషన్లను మూడు నెలల్లోగా పరిష్కరించాలని బీఆర్ఎస్ తరపు లాయర్లు వాదించారు. అయితే బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్‌కు విచారణార్హత లేదని, కోర్టు ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నామని ప్రభుత్వ లాయర్ వాదించారు.పార్టీ మారిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్‌లు రాజకీయ లబ్ధి కోసమే పార్టీ మారారని బీఆర్ఎస్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఫిరాయింపు



ఎమ్మెల్యేల్లో ఒకరైన దానం నాగేందర్ అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ కూడా చేశారని బీఆర్ఎస్ తరపు లాయర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మణిపూర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించినప్పుడు ఆ రాష్ట్రాల్లోని కోర్టులు వెలువరించిన తీర్పులను ధర్మాసనానికి విన్నవించారు. స్పీకర్‌కు, మణిపూర్ హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన కాపీని సైతం కోర్టుకు అందజేశారు. ఈ క్రమంలో న్యాయస్థానాలు స్పీకర్‌కి ఆదేశాలు ఇవ్వడం వీలు పడదంటూ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల తరఫున హాజరైన న్యాయవాది వాదనలు వినిపించారు. ప్రజల చేత ఎన్నికైన నాయకుల

మిగతా 2లో

## బెంగాల్ మాజీ సిఎం కన్నుమూత

భట్టాచార్య భౌతిక అవశేషాలు ప్రభుత్వ ఆస్పత్రికి..

ప్రధాని మోడీ సంతాపం

చిరకాలం గుర్తుంటారు :మమతాబెనర్జీ



పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య వృద్ధాప్య సమస్యలతో గురువారం కోల్‌కతాలోని స్వగృహంలో ఉదయం 8.30 గంటలకు కన్నుమూశారు. 80 ఏళ్ల బుద్ధదేవ్‌కు భార్య మీరా, కుమార్తె సుచేతన ఉన్నారు. ఆమె లింగమార్పిడి శస్త్ర చికిత్స చేయించుకుని కుమారుడుగా ఉంటున్నారు.

2

## నీట మునిగిన భద్రాద్రి

రెండు రోజులుగా భారీ వర్షాలు

నీట మునిగిన పలు కాలనీలు

హరినాధ బాబా ఆలయం వద్ద కుంగిన కల్యాణ మండపం



2

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# కాకరపల్లి గ్రామంలో కనకదుర్గా దేవి అమ్మవారి 13వ వార్షికోత్సవ వేడుకలు.

**అక్షర విజేత కోటనందూరు.** కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, కాకరాపల్లి గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయమును ప్రతిష్టించి 12 సంవత్సరములు పూర్తి చేసుకొని 13వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా 13వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ ఉపసర్పంచ్, ఆలయ కమిటీ చైర్మన్ వాసం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అర్చకులు సంతోష్ శర్మ, నాగేశ్వరరావు శర్మ, వారిచే ఉదయం ఐదు గంటలకు అమ్మవారికి పంచామృతాభిషేకములు, కుంకుమ పూజలు, అలంకరణ, హారతి, మహా నైవేద్యం, పూజాధి కార్యక్రమాలు నిర్వహించి తరువాత భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. నూతనంగా ఉపాలయం నిర్మించి అమ్మవారిని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారిని ప్రతిష్టించిన దగ్గర నుండి గ్రామంలో మరియు చుట్టుపక్కల గ్రామాలు ఎంతో సుభిక్షంగా ఉన్నాయని,భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, దినదినాభివృద్ధి చెందుతూ త్వరలో మహా పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుందని తెలియజేశారు. మధ్యాహ్నం 12 గంటల నుండి



సుమారు 6000 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంటుపల్లి వెంకటేశ్వరరావు, లంక ప్రసాద్, సామినీడి కృష్ణార్జునుడు, పెనుముచ్చు నర్సింగరావు, బంటుపల్లి చిట్టిబాబు, ప్రముఖ వ్యాపారవేత్త వెలగా వెంకట కృష్ణారావు, వాసం రమణ, వాసం గోవిందరావు, వాసం ఏడుకొండలు, వాసం అప్పారావు, గ్రామ పెద్దలు, భక్తులు సహకారంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయముగా పూర్తి చేశారు.

# ప్రాణాలను అరిచేతులు పెట్టుకొని ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులు.

### చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న ఆర్టీసీ అధికారులు

**అక్షర విజేత జుక్కల్** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని తాడుకోలు చౌరస్తా వద్ద ఆర్టీసీ కి సంబంధించిన బస్సులో ప్రయాణించడానికి స్కూల్ విద్యార్థులు బయలుదేరుతారు ఉదయం బాన్సువాడ నుండి ఎల్లారెడ్డి కొత్త బాద్ మోడల్ స్కూల్ కి వెళ్లే విద్యార్థులకు ఉచిత ఆర్టీసీ బస్సులు లేక సరిపోక ఇబ్బందులు పడుతున్నారు ప్రమాద అంచుల్లో విద్యార్థులు స్కూలు పిల్లలు చిన్నారులు స్కూల్ సమయానికి బస్సులు వేయకుండా ఒకే బస్సు వేయడం వల్ల బాన్సువాడ డిపో బాన్సువాడ నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న చిన్నారులు విద్యార్థులు ఉచిత బస్సు ప్రయాణం రేవంత్ రెడ్డి సర్కార్ చిన్నారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకముందే కామారెడ్డి జిల్లా కలెక్టర్ బస్ డిపో మేనేజర్ చర్యలు తీసుకొని బస్సులు చిన్నారుల కోసం స్కూల్ సమయానికి ఎక్కువ బస్సులు వేయాలని ప్రజలు కోరుతున్నారు పిల్లల తల్లిదండ్రులు ప్రజలు కోరుతున్నారు ఎలాంటి ప్రమాదాలు జరగకముందే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు బాన్సువాడ బిజెపి పార్టీ తరఫున బిజెపి కార్యకర్త గుడుగుట్ల అనిల్ కుమార్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు సరిపడే విధంగా ఎలాంటి ప్రమాదాలు జరగకముందే ఆర్టీసీ డిపో ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి బిజెపి కార్యకర్త కోరారు



# పరివ్యావరణాన్ని కాపాడుదాం

### సంప్రదాయలను పాటిస్తూ వినాయక చవితికి మట్టి గణపతులతో ఘనంగా జరుపుకుందాం

### మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరికీ విజ్ఞాపన, ప్రతి ఇంట్లో మట్టి గణపతులను పూజించండి-కేఎల్ఆర్,రాబోయే వినాయక చవితి పండుగను పురస్కరించుకొని, ఈ ఏడాది మట్టి వినాయకులను మాత్రమే ఉపయోగించాలని ఇది మన పర్యావరణాన్ని సంరక్షించడానికి మనందరం కృషి చేయాలని మట్టి గణపతుల వాడకంతో,నీటి కాలుష్యం, తగ్గుతుంది,పర్యావరణ హానికరం కాని రసాయనాల వాడకం తగ్గుతుంది,స్థానిక మట్టితో తయారుచేసిన విగ్రహాల ద్వారా



శిల్పులకు ఉపాధి కలుగుతుంది.మూగజీవాలు చెరువుల్లో తాగునీరు త్రాగడం వల్ల వాటికి ఎలాంటి హాని కలగకుండా ఉంటుంది. చెరువులలో ఉండే చేపలకు కూడా హాని కలగకుండా ఉంటుంది .మన పర్యావరణాన్ని కాపాడుతూ, సంప్రదాయాన్ని పాటిస్తూ ఈ వినాయక చవితి పండుగను మట్టి గణపతులతో ఘనంగా జరుపుకుందాం. ఈ నిర్ణయం మన భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందిస్తుంది."
అందరూ మట్టి వినాయకులను వాడి, ఈ పర్యావరణ అనుకూల కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రతి గ్రామాలలో మట్టి గణపతులను అందజేయాలని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, తెలియజేశారు.

# నీరు పేదలకు పండ్లు పంపిణీ

**అక్షర విజేత,పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జహీరాబాద్ పార్లమెంటు సభ్యుడు సురేష్ షట్కర్ జన్మదిన వేడుకల సందర్భంగా వేట మండల ప్రభుత్వ ఆసుపత్రిలో నీరు పేదలకు గర్భిణి స్త్రీలకు జైరాబాద్ పార్లమెంట్ సభ్యుల జన్మదిన వేడుకలు సందర్భంగా పట్టణ మండలం మహిళా అధ్యక్షురాలు అవుసుల భవాని పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో. పెద్ద శంకరంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు. రాయిని సుధన్. మండల మహిళా అధ్యక్షురాలు. హౌసుల భవాని. పట్టణ అధ్యక్షుడు. గంగారెడ్డి, రాష్ట్ర ఓ.బి.సి .సెల్ ప్రధాన కార్యదర్శి జి. జనార్ధన్. మాజీ జెడ్పిటిసి పార్టీ సీనియర్ నాయకుడు. సురేందర్ రెడ్డి. పార్టీ సీనియర్ నాయకుడు ఆర్.ఎన్. సంతోష్ కుమార్, వేణుగోపాల్ గౌడ్. సుభాష్ గౌడ్.సాయి రెడ్డి. కుంట్ల శ్రీను. శ్రీశైలం. పెరుమాళ్ గౌడ్. మల్లేశం.అంజిరెడ్డి. కాశయ్య. విట్టల్ రెడ్డి. వసేం . మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాఠశాల బస్ ఆటో డీ

### విద్యార్థులకు స్వల్ప గాయాలు

**అక్షర విజేత,పెబ్బేరు:** పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలో ఒక



ప్రైవేట్ పాఠశాల బస్ విద్యార్థులను రంగాపురం గ్రామంలో చేరవేయు క్రమంలో జాతీయ రహదారిపై ఆగివున్న బస్ ను ట్రాలి ఆటో వెనుక నుంచి అతివేగంగా ఢీకొట్టింది.ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంగా కారణంగా ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.ఆటో నడుపుతున్న డ్రైవర్ మద్యం మత్తులో ఉండటం ప్రమాదానికి ముఖ్య కారణం.పాఠశాల బస్సు వెనక అద్దాలు పగలగా,ఆటో పూర్తిగా ధ్వంసం అయింది.పాఠశాల విద్యార్థులకు స్వల్ప గాయాలు కాగా,ఆటో డ్రైవర్ తో పాటు మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.గాయ పడ్డ వారిని హైవే పోలీస్ సిబ్బంది కర్నూల్ ఆసుపత్రికి తరలించారు.

# తమ్ముడు కుటుంబం పిర్యాదు మేరకు అన్నపై కేసు నమోదు



**అక్షర విజేత,పెబ్బేరు:** పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామానికి చెందిన వడ్డె కురుమూర్తి(40) భార్య చనిపోవడంతో అతని ఇద్దరు పిల్లలను తన తమ్ముడు పోషిస్తున్నాడు.బుధవారం రోజు కురుమూర్తి మద్యం మత్తులో తన తమ్ముని ఇంటికి వెళ్లి తన పిల్లలతో పాటు,తమ్ముడి భార్యతో గొడవపడ్డాడు.వారి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండ్ నిమిత్తం వనపర్తి కోర్టుకు పంపినట్లు పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

# తీజ్ పండుగ ఉత్సావాల్లో పాల్గొన్న బిజెపి జిల్లా నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి

**అక్షర విజేత నర్సంపేట** నర్సంపేట మండలం కొండసముద్రం తండా సోదరుల ఆహ్వానం మేరకు తీజ్ పండుగ ఉత్సావాల్లో పాల్గొనీ తీజ్ పండుగ శుభాకాంక్షలుతెలియజేసిన వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి , నర్సంపేట పట్టణ అధ్యక్షులు అచ్చ దయాకర్ , నర్సంపేట మండల బీజేవైఎం అధ్యక్షులు ఆముదాల రమేష్ ,నర్సంపేట పట్టణ బీజేపీ నాయకులు బానోత్ రాజేందర్ , సోషల్ మీడియా ఇంచార్జ్ సప్తగిరి రెడ్డి ,తండా గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు,



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వాలి

**అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రజలను ఆదుకోవాలని పంట నష్టపరిహారం అందించాలని ఇల్లు కోల్పోయిన వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

స్థానిక కొత్తగూడెం క్లబ్ లో గురువారం పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి మొక్కజొన్న మిర్చి వరి పంట వేసిన రైతులు నష్టపోయారని ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గోదావరి చుట్టుపక్కల ప్రాంతాలు వరదలతో మునిగిపోయాయని వరదలు కారణంగా ఆ ప్రాంత ప్రజలు సర్వం కోల్పోయారని వారిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని వర్షాలు తగ్గే వరకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇల్లు కోల్పోయిన ప్రజలకు మొదటి విడత ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరారు. నిబంధనల పేరుతో కొద్దిమంది రైతులకు రుణమాఫీ చేయడం లేదని షరతులు లేకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ సౌకర్యం కల్పించాలని కోరారు. గోదావరి వరదల నుండి భద్రాచలం ప్రజలను రక్షించడానికి శాశ్వత పరిష్కారంగా కరకట్ట నిర్మాణం చేపట్టాలని భద్రాచలం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ బొగ్గు బ్లాకుల వేలంకు నిరసనగా అఖిలపక్ష రాజకీయ పార్టీలు కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసి ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించాలని జరుగుతున్న ఉద్యమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని ఆ




పోరాటాన్ని ప్రభుత్వమే ముందుండి నడిపించాలని అన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా మొదట డిజైన్ పద్ధతిలోనే సాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రాంతాల మధ్య జల వివాదం రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఒలంపిక్స్లో భారత్ తరుపున రెజ్లర్ విభాగంలో సెమీ ఫైనల్కి వచ్చి ఫైనల్కి వెళ్లే దశలో వంద గ్రాముల బరువు ఎక్కువ ఉందనే కారణంతో తొలగించడం దుర్మార్గం అన్నారు. కమీషన్ వేసి విచారణ జరిపించి వినీష్ ఫోగటికి న్యాయం చేయాలని అన్నారు. భారత ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన ఫొగట్కి అభినందనలు తెలిపారు. వరద సహాయక చర్యల్లో పార్టీ శ్రేణులు పాల్గొని ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వాయనాడ్ వరద బాధితులకు విరివిగా విరాళాలు సేకరించి పంపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, యలమంచిలి రవికుమార్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏజె రమేష్, ఎంబి నర్సారెడ్డి, ఎం జ్యోతి, కె బ్రహ్మాచారి, కారం పుల్లయ్య, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారయణ, ఎస్ఎనబి, రెపాకుల శ్రీనివాస్, దొడ్డ రవి, వీర్ల రమేష్, వంశి, అర్జున్, స్వామి, భూక్యా రమేష్, పద్మ, చిలకమ్మ, గంగా, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల పై దాడి కి నిరసనగా కోర్టు విధులు బహిష్కరణ

**బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి**

అక్షర విజేత నర్సంపేటజనగాం పోలీస్ స్టేషన్లో ఒక కేసు



విషయం లో మాట్లాడటానికి వెళ్ళిన అమృత రావు మరియు కవిత న్యాయవాద దంపతుల పై పోలీసుల దాడి నీ నిరసిస్తూ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు ఈ రోజు మరియు రేపు కోర్టు విధులు బహిష్కరిస్తూ రెడ్ రిబ్బన్ తో నిరసన కార్యక్రమం తెలియ జేస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు అంబటి శ్రీనివాస్,తండ సారంగపాణి,తొగరు నర్సింహారెడ్డి,గుళ్ళ ప్రభాకర్,మోటురి రవి,కొంగరి రాజు,బోట్ల పవన్,కంసానీ అశోక్,బొడ్డుపేల్లి అజయ్,పొనుగోటి అజయ్,దాస్యం రంగనాథ స్వామి,మాంకాలి ప్రభాకర్ తదితర న్యాయవాదులు పాల్గోని నిరసన తెలియజేశారు.

## రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం గడువు పొడిగింపు

**సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి**

అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:సింగరేణి కాలరీస్



సామాజిక బాధ్యతతో చేపట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం గడువును ఈ నెల 12 తేదీ వరకు పొడిగించినట్లు సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ గురువారం ఒక ప్రకటన తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన యువత సివిల్స్ ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధిస్తే సింగరేణి తరపున రూ.లక్ష ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేతుల మీదుగా గత నెల 20వ తేదీన ఈ పథకం ప్రారంభించిన విషయం తెలిసిందేనని తెలిపారు. ఈ పథకంలో దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 6వ తేదీ వరకు గడువు విధించడం జరిగిందని అయితే గడువు పొడగించాల్సిందిగా అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఈ నెల 12వ తేదీకు పెంచినట్లు ఆయన తెలిపారు. అర్హులైన అభ్యర్థులు సింగరేణి వెబ్సైట్ %ంఎఎశ్రీఎఱఅవం.ఇశీఎ% ను సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు

## స్పాట్ అడ్మిషన్ల కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

అక్షర విజేత,పెబ్బేరు:పెబ్బేరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాలలో ఖాళీగా మిగిలిపోయిన సీట్లకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జయచంద్ర ఒక ప్రకటనలో తెలియజేశారు.ధరఖాస్తులు తేదీ ఆగస్టు 08 నుండి11వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. తర్వాతి రోజు సోమవారం 12 వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామన్నారు.కావున ఆసక్తి కలిగిన అభ్యర్థులు అన్ని రకాల ఒరిజినల్ సర్టిఫికెట్లతో సకాలంలో హాజరు కావలసిందిగా ప్రిన్సిపాల్ జయచంద్ర కోరారు.

## కోటనందూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో

# ఎస్ఎంసి ఎన్నికలు ఏకగ్రీవం

అక్షర విజేత కోటనందూరు.కాకినాడ జిల్లా, కోటనందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలలో కోటనందూరు గ్రామానికి చెందిన చందక శ్రీను చైర్మన్గా, కడితి మణి వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఎన్. వేణుగోపాల్ ప్రకటించారు. ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు అధికారులు ఉంటుందని తెలియజేశారు. ముందుగా తరగతలు వారీగా ముగ్గురు సభ్యులు చొప్పున ఎన్నుకొని మొత్తం 15 మంది సభ్యుల నుండి చైర్మన్, వైస్ చైర్మన్ లగా కమిటి సభ్యులు బలపరిచి ఆమోదించారు. ప్రధానోపాధ్యాయుడు ఎన్ వేణుగోపాల్ వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమాన్ని ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు కె.నాగభూషణం హోస్ట్ గా వ్యవహరించారు. ఎన్నికైన చైర్మన్ చందక శ్రీను, వైస్ చైర్మన్ కడితే మణి లను అధ్యాపక బృందం తో పాటు, రాజకీయ ప్రముఖులు, మిత్రులు, బంధువులు, విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు. మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గాడి రాజబాబు ఈ కార్యక్రమానికి విచ్చేసి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ లు మీడియాతో మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నాకు ఈ పదవి కట్టబెట్టిన విద్యార్థులు తల్లిదండ్రులకు, రాజకీయ ప్రముఖులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలగా వెంకట కృష్ణారావు, బోడపాటి సత్యనారాయణ చింతకాయల రవి, పల్లా రామకృష్ణ, ఎల్ ఎస్ ఎన్ మూర్తి, పంపనబోయిన శివన్నారాయణ,అంకారెడ్డి వెంకటేష్, పల్లా రామకృష్ణ, తెలుగు మహిళా నాయకురాలు గంటా అమ్మాజీ, జనసేన నాయకులు అంకారెడ్డి రాజశేషు, పెనుముచ్చు ప్రవీణ్, అల్లు రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంట నిర్మించాలి వర్షపు నీటిని ఒడిసిపెట్టి భూగర్భ జలాల అభివృద్ధి తోడ్పడాలి

అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంట నిర్మించాలి వర్షపు నీటిని ఒడిసిపెట్టి భూగర్భ జలాల అభివృద్ధికి తోడ్పడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీలో నిర్మించినటువంటి రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ఇంకుడు గుంట నిర్మాణాన్ని గురువారం ఆయన పరిశీలించి ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంటను నిర్మించాలని తద్వారా ప్రతి భవనం పై పడినటువంటి వర్షపు నీటి చుక్కను వడిసి పట్టి భూగర్భ జలాల అభివృద్ధికి తోడ్పడాలని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ప్రభుత్వం బిల్డింగ్లకు గాని ప్రైవేట్ బిల్డింగ్లకు గాని ప్రతి ఒక్కరు వీటిని నిర్మించి భావితరాల భవిష్యత్తుకు బాట వేయాలని సూచించారు. విద్యానగర్ గ్రామపంచాయతీలో నిర్మించినటువంటి



రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ తో పాటుగా కొత్తవరవడి తోటి ఏర్పాటు చేసినటువంటి పిచ్చి గడ్డిని తొలగించు యంత్రాన్ని పరిశీలించారు. ఈ విధానం చాలా బాగుందని యంత్రాన్ని అందరూ ఉపయోగించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో పనస మొక్కను నాటి ఆరు మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించి అందరూ కూడా మొక్కలు నాటే విధంగా ఉత్తేజితం చేసి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. డి ఆర్ డి ఓ విద్యా చందన, చుంచుపల్లి తాసిల్దార్ విద్యానగర్ ప్రత్యేక అధికారి పానెం కృష్ణ, ఎంపీడీవో వీడివి అశోక్ కుమార్, ఎంపీఓ సత్యనారాయణ, ఈజీఎస్ ఈసీ పి.నాగరాజు, పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేట లో సురేష్ షట్కర్ జన్మదిన వేడుకలు.

**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:**మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జహీరాబాద్ పార్లమెంటు సభ్యుడు సురేష్ షట్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తల మధ్య ప్రియతమ నాయకునికి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో. పెద్ద శంకరంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు. రాయిని సుధన్. మండల మహిళా అధ్యక్షురాలు. హౌసుల భవాని. పట్టణ అధ్యక్షుడు. గంగారెడ్డి, రాష్ట్ర ఓ.బి.సి .సెల్ ప్రధాన కార్యదర్శి జి. జనార్ధన్. మాజీ జెడ్పిటిసి పార్టీ సీనియర్ నాయకుడు. సురేందర్ రెడ్డి. పార్టీ సీనియర్ నాయకుడు ఆర్.ఎన్. సంతోష్ కుమార్, పేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాను గౌడ్. వేణుగోపాల్ గౌడ్. సుభాష్ గౌడ్.సాయి రెడ్డి. కుంట్ల శ్రీను.శ్రీశైలం. పెరుమాళ్ గౌడ్. జైపాల్ గౌడ్. మల్లేశం.అంజిరెడ్డి. కాశయ్య. విట్టల్ రెడ్డి. వసేం . మరియు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# హస్తినాపురం లో ఘనంగా శ్రీ మణికంఠ స్వీట్ హౌస్ ప్రారంభోత్సవం

**అక్షర విజేత, ఎల్బీ.నగర్** హస్తయినాపురం లోని ఓంకార్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మణికంఠ స్వీట్ హౌస్ ను స్థానిక కార్పొరేటర్ బానోత్ సునీత నాయక్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హస్తినాపురం ఏరియా కాలనీ వాసులకు చేరువగా నాణ్యమైన, సుచి, శుభ్రమైన ప్యూర్ నేతి తో చేసిన రుచికరమైన మిఠాయి లు సరసమైన ధరలకే లభిస్తున్నాయని అన్నారు.యాజమాని శ్రీనివాస్ మాట్లాడుతూ..తమ షాప్ లో నాంకిన్, డ్రై ఫ్రూట్స్, చాట్, జ్యూస్ లభిస్తాయని,రాఖీ పండగ కి డిస్కౌంట్ ఆఫర్ తో నేతి తో చేసిన పలు రకాల మిఠాయి లు తక్కువ ధరలకే అందిస్తున్నామని డెలివరీ సౌకర్యం కూడా కలదని తెలిపారు.తమ షాపు లో లభించే ప్రతీది నాణ్యమైన, తాజదనంగా సుచి,శుభ్రతను కలిగి ఉంటుందని తెలిపారు.అవసరమైన వారికి ఎన్ ఆర్ ఐ పాకింగ్ కూడా చెస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో పలువురు నాయకులు, బంధుమిత్రులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇద్దరు బడి బయట బాలికలు కస్తూరిబా పాఠశాలకు.

**డి అంజయ్య విశ్రాంత మండల విద్యాధికారి.**

**అక్షర విజేత సంగారెడ్డి :** గురువారం సదాశివపేట మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన విభూతి సునీత 13 సంవత్సరాలు లక్ష్మీ 16 సంవత్సరాలు సునీత 8వ తరగతి పూర్తి చేసి బడి మానివేసింది. లక్ష్మీ 10వ తరగతి పూర్తి చేసి ఇంటర్లో ప్రవేశం తీసుకోలేదు. పేదరికం, ఆర్థిక కారణాలు, బాలికల సంరక్షణ, చదివిలువ తెలువకపోవడం, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం వల్ల చదువు మానివేసి గ్రామంలోనే తల్లిదండ్రులకు సాయం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఆత్మకూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి తెలుసుకొని విశ్రాంత మండల విద్యాధికారి డి అంజయ్యకు తెలపడం జరిగింది. ఇప్పటికే విద్య సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు కావస్తుంది. పాఠశాలలో కళాశాలలో సీట్లు దొరకడం కొంచెం కష్టమైన పని, అయినా ఈ విషయాన్ని జిల్లా సమగ్ర శిక్ష అధికారి సుప్రియ మరియు మాధవి లతో విశ్రాంతి మండల విద్యాధికారి డి అంజయ్య చర్చించి చివరకు రాయికోడ్ కస్తూరిబా పాఠశాలలో సునితను 9వ తరగతిలో, లక్ష్మిని ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎం పి హెచ్ డబ్ల్యు కోర్సులో సీట్లు ఒప్పించారు. అలాగే సునీత లక్ష్మీ తల్లిదండ్రులైన రాజు, శంకరమ్మకు మరియు సునీతకు లక్ష్మికి బాలికలకు కౌన్సిలింగ్ ఇచ్చి బాలికల చదువు విలువ తెలిపి, విద్యార్థి చట్టం 2009, బాల కార్మికుల హక్కు చట్టం 2005, తెలిపి ఇద్దరు బాలికలను రాయకోడు కస్తూరిబా పాఠశాలలో చేర్పించడం జరిగింది. వీరికి హాస్టల్ వసతి పాఠ్యపుస్తకాలు దుస్తులు అందించడం జరిగింది. ఇద్దరినీ పాఠశాలలో చేర్పించడానికి కృషి చేసిన సమగ్ర శిక్ష అధికారులు సుప్రియ, మాధవికి, రాయికోడ్ ప్రత్యేక అధికారికి, మరియు ఆత్మకూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమణికి విశ్రాంత మండల విద్యాధికా డి.అంజయ్య కృతజ్ఞతలు తెలిపారు.







ఇట్లు లిడి.అంజయ్య మండలం విద్యాధికారి సదాశివపేట

# తెలంగాణ ఉద్యమకారుణ్ణి సన్మానించిన సీతక్క

**అక్షరవిజేత, హైదరబాద్:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రము కోసం జరిగిన మాలి దశ ఉద్యమం లో ముందుండి ఉద్యమన్ని నడిపిన ఉడుత రవి యాదవ్ ను రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ. గ్రామీణ అభివృద్ధి. స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు సీతక్క హైదరాబాద్ సచివాలయం లో సన్మానం చేయడం జరిగింది ఉడుత రవి యాదవ్ మంత్రిగారికి తెలంగాణ ఉద్యమం లో పాల్గొన్న ఉద్యమకారులను ఉద్యమ కళాకారులను గుర్తించాలని వారికి న్యాయం జరిగే విదంగా మన ప్రభుత్వం చొరవచుపాలని కోరడమైనది గత ప్రభుత్వం ఉద్యమకారులను ఉద్యమ కళాకారులను నమ్మించి మోసం చేశారాని పదేళ్ల పరిపాలించిన దొర %ఎెషఈ% మాకు చేసింది ఏమి లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇందిరమ్మ రాజ్యం కోసం మళ్ళీ మేము %ఎెషఈ% దోరకు వ్యతిరేకంగా పని చేశాం రాజ్యాని తెచ్చుకున్నాం పేదల పెన్నిధి ఉద్యమాల ఊపిరి యువ ముఖ్య మంత్రివర్యులు రేవంతన్న పాలనలో మాకు న్యాయం చేయాలనీ కోరడమైనది ఈ కార్యక్రమం సకల కళ సాంస్కృతిక మండలి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం సుధాకర్ పాల్గొన్నారు.



# నిజాంసాగర్ ప్రాజెక్టును పరిశీలించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి



**అక్షర విజేత జుక్కల్**కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ ప్రాజెక్టును గురువారం పరిశీలించిన మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి బాన్సువాడ నుండి హైదరాబాద్ వెళ్ళుతూ మార్గమధ్యంలో నిజాంసాగర్ మండలం లోని నిజాంసాగర్ ప్రాజెక్టును పరిశీలించిన పోచారం ప్రాజెక్టులో ప్రస్తుతం నిల్వ ఉన్న నీరు, ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో వంటి వివరాలను సాగునీటి శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాల్మన్ ను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం ప్రాజెక్టులో 3.9 టీఎంసీ ల నీరు నిల్వ ఉన్నదని, ఇన్ ఫ్లో 400 క్యూసెక్కులు వస్తున్నదని సాగునీటి శాఖ అధికారులు పోచారం తెలిపారు.

# పోలీస్ శాఖలో బదిలీలు అనివార్యం

**ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్**



**అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి**మహబూబాబాద్ జిల్లా తొర్రుర్ సీఐ గా విధులు నిర్వహించి బదిలీ పై ఖమ్మం కమీషనరేట్ పరిధిలో కూసుమంచి సీఐ వెళ్తున్న సీఐ సంజీవ మరియు తొర్రుర్ ఎస్.ఐ గా విధులు నిర్వహించి బదిలీ పై కూసుమంచి ఎస్.ఐ గా వెళ్తున్న ఎస్.ఐ జగదీష్ లను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శాలువతో సన్మానించి మేమేంటో అందచేసారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డిఎస్పీ తిరుపతి రావు, పాల్గొన్నారు.

# అబ్కారీ శాఖ సమక్షంలో నల్లబెల్లం నీటిలో పారవేసిన మహబూబాబాద్ జిల్లా పోలీసులు

**అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ (ఐపీఎస్) ఆదేశాలమేరకు మహబూబాబాద్ జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేయబడిన నల్లబెల్లం ఈ రోజు మహబూబాబాద్ జిల్లా పోలీస్ స్టేషన్లో పరిధిలో పర్యావరణ కాలుష్య నియంత్రణా నిబంధనలను పాటిస్తూ జిల్లా ఎక్సయిస్ శాఖ సమక్షంలో పారె నీటిలో పారావేసి విచ్చిన్నం చేయడం జరిగిందని మహబూబాబాద్ జిల్లా పోలీసులు.



అక్షర విజేత

# గ్రామపంచాయతీ కార్మికుల ఒక్కరోజు ధర్నా



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:పెద్ద శంకరంపేట్ కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఒక్కరోజు ధర్నా కార్యక్రమం చేశారు ధర్నాకు కార్యక్రమానికి ముందస్తు గా ఎంపీడీవో గారికి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా కార్మిక నాయకుడు రాములు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సిబ్బంది పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని పంచాయితీ సిబ్బందిని పర్మనెంట్ చేసి కనీస వేతనం ఇవ్వాలని వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని పిఆరసి పరిధిలో కి గ్రామ పంచాయితీ సిబ్బందిని తీసుకురావాలని జీవో 51 ని సవరించాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పాత క్యాటగిరిని యధా విధంగా కొనసాగించాలని విధి నిర్వహణలో ప్రమాదం లో మరణించిన కార్మికులకు కుటుంబ సభ్యులకు ఒకరికి రూపాయలు 10 లక్షలు నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని కార్మికులు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


# ధర్మసమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా తాళ్ల నరేష్



అక్షర విజేత: చిగురుమామిడి:ధర్మసమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన తాళ్ల నరేష్ ను నియమించినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజినల్ ఇంచార్జ్ చిలువేరు శ్రీకాంత్ తెలిపారు.గురువారం జిల్లా కార్యాలయంలో జిల్లా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తాళ్ల నరేష్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు ఫూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షిరామ్ పోరాటాన్ని కొనసాగించే ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ మాత్రమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తొంబై శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల రాజ్యాధికారమే లక్ష్యంగా ధర్మ సమాజ్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు.తన పైన నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు విశారదాన్ మహారాజ్,రీజినల్ ఇంచార్జ్ చిలువేరు శ్రీకాంత్,జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.జిల్లాలో పార్టీ బలపేతం కోసం పనిచేస్తానని తెలిపారు.

# చెన్నారావుపేట వ్యవసాయ సహకార సంఘం కు తనిఖీ కి కోరిన కాట కుమారస్వామి

అక్షర విజేత నర్సంపేటకమిషనర్ ఫర్ కోపరేట్అండ్ సొసైటీస్ తెలంగాణ హైదరాబాద్ కి సమాచార హక్కు చట్టం 2005 తనిఖీ చట్టం 2(జె )(1) ప్రకారం సెక్షన్ 6(3) బాధలయింపు చట్టం ద్వారా వరంగల్ జిల్లాచెన్నారావుపేట మండల వ్యవసాయ సహకార సంఘం కు తనిఖీకోరిన కాట కుమారస్వామి



# కేవలం ఉనికి కోసమే బారాస ఆరోపణలు

**బారాస నాయకులపై ధ్వజమెత్తిన కాంగ్రెస్ శ్రేణులు**

**జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్**




అక్షర విజేత, పెబ్బేరు: పెబ్బేరు సంత స్థలంపై బారాస,కాంగ్రెస్ శ్రేణులు ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శల పర్వం కొనసాగుతోంది. బుధవారం బారాస నాయకులు నిర్వహించిన కార్యక్రమానికి దీటుగా గురువారం రోజు వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పెబ్బేరుకు అభివృద్ధి పరంగా చేసింది నష్టమే తప్ప,అభివృద్ధి శూన్యం అని విమర్శించారు.పెబ్బేరు సంత స్థలం పై మీకు అంత పట్టుదలే ఉంటే మీరు ఎంపీటీసీ,జడ్పీటిసి మరియు సర్పంచ్ గా ఉన్న సమయంలో నగదు డిపాజిట్ చేసిన మీరు స్థల వివాదంపై శాశ్వత పరిష్కారం ఎందుకు చూపలేదన్నారు.బారాసా నేతలు కేవలం ఉనికి కాపాడుకోవడానికి మాత్రమే ఆరోపణలు చేస్తున్నారన్నారు.మీరు అధికారంలో ఉన్నప్పుడు సంత స్థలం కావాలని ఎన్నిసార్లు ప్రయత్నాలు చేశారో తెలపాలన్నారు. సంత స్థలం కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ నేను సర్పంచ్ గా ఉన్నప్పుడు చాలా ప్రయత్నం చేశానన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు అందరం కలిసి సాధించుకుందాం అనే ఆలోచన ఎందుకు చేయలేదన్నారు. గిఫ్ట్ డీడ్ గా ఇచ్చిన స్థలం ఎమ్మార్వో పై కాకుండా మున్సిపల్ కమిషనర్ పై ఎందుకు రిజిస్ట్రేషన్ చేయలేదని ప్రశ్నించారు.ప్రస్తుత సంతస్థల పరిస్థితికి మీరే కారణం అని బారాస నాయకులపై విమర్శల వస్త్రం కురిపించారు. పెబ్బేరు రెవిన్యూ డివిజన్ సాధన విషయంలో వంద రోజులు దీక్ష చేయడం జరిగిందని గుర్తు చేశారు. బారస నాయకులు చేసిన తప్పులు సరిచేసుకొని ప్రజల్లోకి రావాలని కోరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొంతం దయాకర్ రెడ్డి మాట్లాడుతూ నిన్న జరిగిన ప్రెస్ మీట్ పరిశీలన చేసినట్లయితే బారాస వారు సంత స్థలంపై పంచిన కరపత్రాలు చూసి ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారన్నారు. బారాస అధికారంలో ఉన్నప్పుడు సంత స్థలంపై దీక్షలు,ధర్నాలు, రాస్తారోకోలు చివరగా పెబ్బేరు బందుకు పిలుపునిచ్చిన సహకరించలేదని గుర్తు చేశారు.నిబద్ధతతో పనిచేసే ఉంటే సంత స్థలం ఎక్కడికి పోయేదికాదని విమర్శించారు.సంత స్థలంపై ఎమ్మెల్యే మేఘారెడ్డితో పదేపదే చర్చ జరుగుతుందని తెలిపారు. అధికారములో ఉన్నాం, కాబట్టి సంత స్థలం ఖచ్చితంగా లీగల్ గా సాధించుకుంటామన్నారు. మీలాగా మాటలు చెప్పే ప్రభుత్వం కాదు,మాది చేతల ప్రభుత్వం అని సంత స్థలం సాధించుకుంటూ, అటు పూజారులకు న్యాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధూపం సర్వేశ్, సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, డైరెక్టర్ రాములు, సత్యనారాయణ, పెద్ద రాములు,సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 21 వేల రూపాయలు ఇవ్వాలి



అక్షర విజేత సంగారెడ్డి:ఒక్కరోజు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె స్థానిక ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ధర్నాసీఐ టియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 21 వేల రూపాయలు ఇవ్వాలని, సిబ్బందిని తక్షణమే పర్మినెంట్ చేయాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా (ఒక్కరోజు సఫాయి బంద్) ఒక్కరోజు సమ్మె సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఈ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచుతానని సిబ్బందిని పర్మినెంట్ చేస్తా అని హామీ ఇచ్చిన అమలు జరపడం లేదు. అనేక గ్రామాలలో జీతాలు కూడా పెండింగ్లో ఉన్నాయన్నారు, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 21000 ఇవ్వాలని గ్రామపంచాయతీ సిబ్బందిని తక్షణమే పర్మినెంట్ చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుంది అన్నారు ఎన్నికల ముందు అనేక మాటలు చెప్పిన ఆచరణలో మాత్రం అమలు జరపడం లేదు అన్నారు. అనేక సంవత్సరాల నుంచి పోరాడుతున్న చాలీచాలని జీతాలతో పని చేస్తున్న మేము మా కుటుంబ పోషణ గడపడం చాలా కష్టంగా ఉందన్నారు . అనేక గ్రామాలలో అనేక రకాల పనులు మేము చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని గుర్తించడం లేదన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం యూనియన్ నాయకత్వంతో చర్చలు జరిపి మా సమస్యలు పరిష్కరించాలని లేదు యెడల మరో పోరాటం ఈ రాష్ట్ర ప్రభుత్వంపై చేయవలసి వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు శేఖర్ ,సంజీవులు, నగేష్ ఆనందం, మహేష్, రామచందర్ మైపాల్ పోచయ్య యాదమ్మ సుమలత తదితరులు పాల్గొన్నారు

# అక్షర విజేత కథనానికి స్పందన

**రెండు రోజుల్లో గోవులను,గేదలను తొలగించాలి**

**ప్రత్యేక అధికారి తహసిల్దార్ వరలక్ష్మి హెచ్చరిక**



అక్షర విజేత వీపనగండ్ల: వీపనగండ్ల మండల కేంద్రంలో అమ్మాయిపల్లి ప్రధానమైన రోడ్డుపై గోవులను,గేదెలను ఇండ్ల మధ్యనే ఉంచి కాలనీవాసులు దుర్వాసన మరియు ఈగలు కుట్టి అనేకమైన రోగాలకు గురి చెందుతున్నారని అక్షర విజేత దినపత్రికలో ప్రచురియం చేయడం జరిగింది. వెంటనే గ్రామ ప్రత్యేక అధికారి తహసిల్దార్ వరలక్ష్మి స్పందించి అపరిశుభ్ర వాతావరణం ఉన్న కాలనీని పర్యవేక్షణ చేసి ఆ గోవుల,గేదెల యజమాని అయినటువంటి కిష్టయ్యకు ఇక్కడి నుండి వెంటనే గోవులను తరలించి అపరిశుభ్రంగా ఉన్న వాతావరణాన్ని శుభ్రపరచాలని హెచ్చరించడం జరిగింది. రెండు రోజుల్లో గోవులను,గేదెలను తరలించకపోతే చుట్టుపక్కల గ్రామాల రైతులు ఎవరైనా పెంచుకోవడానికి ఆసక్తి కలిగి ఉన్నవారికి అప్ప చెప్పుతామని యజమానికి సూచించడం జరిగింది.గోవులను,గేదెలను పెంచుకోవడానికి ఆసక్తి కలిగి ఉంటే తహసిల్దార్,ఎస్సైని గాని సంప్రదించి నిబంధనల ప్రకారం ఒప్పందం రాసిస్తే వారికి అట్టి గోవులను,గేదెలను ఇవ్వటం జరుగుతుంది. లేనిచో గోవులను,గేదెలను ఇతర ప్రాంతానికి తరలించడానికి చర్యలు తీసుకుంటామని యాజమాని కిష్టయ్యను హెచ్చరించడం జరిగింది.

అక్షర విజేత

# అరకొర బస్సులు.. విద్యార్థుల అవస్థలు.

**బడి బస్సులు లేక అవస్థలు పడుతున్న విద్యార్థులు.**

**విద్యార్థుల కోసం బస్సు ఏర్పాటు చేయాలి:విద్యార్థులు,తల్లిదండ్రుల డిమాండ్.**

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:**కేశంపేట మండలంలోని దత్తాయపల్లి నుండి పాపిరెడ్డి గూడ గ్రామం వరకు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు నిత్యం విద్యార్థులు వెళ్తున్నామని,బస్సులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.పలు మార్గాల్లో బస్సు సర్వీస్‌లు లేవు. ఉన్న రూట్లలో సమయానికి రాక ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోంది. దీంతో విద్యార్థులకు ఇక్కట్లు తప్పడం లేదు.ఒకవైపు మారుమూల గ్రామాలకు సరైన బస్సులు లేక ఇంకో వైపు సమయానికి బస్సులు రాకపోవడంతో పాఠశాలలకు వెళ్లలేక పోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు.సరైన బస్సులు లేక ప్రతి రోజు విద్యార్థినిలు కాలినడకన వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని,తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత



శాఖ అధికారులు స్పందించి దత్తాయిపల్లి నుండి పాపిరెడ్డి గూడెం వరకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు...

# కేరళ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

**వయనాడ్ ప్రాంత వాసులకు ప్రజలు బాసటగా నిలవాలి**

**సీపీఐ, ఏఐటీయూసీ,ఏ ఐ వై ఎఫ్,ఏ ఐ ఎస్ ఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో వరద బాధితుల నిధి సేకరణ కార్యక్రమం**

**(అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి) :**కేరళ రాష్ట్రంలోని వయనాడ్ లో ఇటీవల సంభవించిన వరదల కారణంగా కొండచరియలు విరిగిపడ్డ ఘటనలో వందలాది ప్రజలు మృత్యువాత పడ్డారు, వేలాదిమంది నిరాశ్రయులు అయిన బాధితులకు అండగా నిలవాలని సీపీఐ, ఏఐటీయూసీ, ఏ ఐ వై ఎఫ్, ఏ ఐ ఎస్ ఎఫ్ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లో వరద బాధితుల నిధి సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా పూర్వ అధ్యక్షుడు ఎస్. శంకర్ రావు, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర లు మాట్లాడుతూ... కేరళ రాష్ట్రంలో సంభవించిన వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రానికి చేయూతగా 5వేల కోట్లను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడ ఆకస్మిక విపత్తులు సంభవించినా ప్రజలంతా ఐక్యమత్యంతో సహాయ సహకారాలు అందిచాల్సిన బాధ్యత పౌరులపై ఉంటుందని వారు ఉద్ఘటించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సహాయక చర్యలను వేగవంతం చేసుకోవడానికి పటిష్ట అధికార యంత్రాంగాన్ని తయారుచేయాలని వారు అన్నారు. అదేవిధంగా విపత్తులను ముందుగానే పసిగట్టడానికి మరింత సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వారు సూచించారు. కేరళ రాష్ట్రం వాయనాడ్ లో కొండచరియలు విరిగిపడటంతోపాటు ఘోరమైన




ప్రకృతి బీభత్సం కారణంగా 27 మంది అమాయక పిల్లలు 76 మంది మహిళలతో సహా 296 మంది ప్రాణాలను కోల్పోయారని, చాలామంది జాడలేకుండా పోయిందని, తమ ఇళ్ళ కొట్టుకుపోవడమే కాకుండా ప్రజలు జీవనోపాధిని కూడా కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విపత్తులో నష్టపోయిన వారికి అవసరమైన సహాయాన్ని అందించడంలో మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వాయనాడ్ లో ఏ ఐ వై ఎఫ్ శ్రేణులు రాత్రిపగలు లెక్కచేయక సహాయక చర్యల్లో పాల్గొంటూ బట్టలు, ఆహారం, ఔషదాలు అందిస్తున్నారని తెలిపారు. ప్రకృతి విపత్తుతో తలక్రిందులైన వాయనాడ్ ప్రజలను తక్షణం ఆదుకోవలసిన అవసరం ఉందని, తమ జీవితాలను పునర్నిర్మించుకోవాడానికి ప్రజలు అవసరమైన సహాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేసారు. ఏ ఐ వై ఎఫ్ కేరళ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 20కుటుంబాలకు సొంత ఇల్లు నిర్మిస్తున్నట్లు ప్రకటించారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా నేత సతీష్ కుమార్, మహేష్, సోహైల్, కిరణ్, గిరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు**

**అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు**

**విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం**

**ఇష్టపడి చదివి మీరు ఎంచుకున్న గోల్ రీచ్ కావాలి**

**చేర్యాల సీఐ ఎల్. శ్రీను**

**అక్షర విజేత, కొమురవెల్లి:** కొమురవెల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాదృత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి ఏఎస్ఐ రమణమూర్తి, ఇన్చార్జ్ హెడ్మాస్టర్ కే తిరుపతిరెడ్డి, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్ పాల్గొన్నారు.



## మాజీ సిఎం బుద్ధదేవ్ భట్టాచార్య కన్నుమూత

**కోల్‌కతా ఆగష్టు 8 :** పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య గురువారం ఉదయం కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, న్యూమోనియాతో బాధపడుతూ ఇవాళ తుదిశ్వాస విడిచారు. 2000 నుంచి 2011 వరకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సేవలందించారు. సిపిఎం పార్టీలో పొలిట్ బ్యూరో సభ్యుడిగా పని చేశారు. జ్యోతిబసు మంత్రవర్గంలో మంత్రిగా పని చేసి పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. 1944 మార్చి బెంగాల్ ప్రెసిడెన్సీలో బుద్ధదేవ్ జన్మించారు. సిపిఎం పార్టీలో రాకముందు స్కూల్లో టీచర్ గా పని చేశారు. ఆయనకు భార్య మీరా, కుమారుడు సుచేతన్ ఉన్నారు.

## సబితా ఇంద్రారెడ్డి ని కలిసిన నిజాం కాలేజ్ విద్యార్థులు.



**అక్షర విజేత మహేశ్వరం** గత ప్రభుత్వం నిజాం కాలేజ్ విద్యార్థినిల కోసం, యూజి అమ్మాయిలకు మరియు పీజీ వరకు అమ్మాయిలకి వేరువేరుగా హాస్టల్ భవనాలు కట్టించినప్పటికీ ప్రస్తుతమున్న యూజీ భవనంలో పీజీ అమ్మాయిలకు 50%, యూజీ అమ్మాయిలకు 50% కేటాయించడాన్ని నిరసిస్తూ గత 6 ధర్నా చేస్తున్న అమ్మాయిలు మాజీ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,ని కలిసి గతంలో మీరిచ్చిన ఆదేశాలకు అనుగుణంగా 100% యూజీ విద్యార్థినులకు కేటాయించేలా చూడాలని కోరారు. అమ్మాయిల చీకట్లో కూడా చేసిన ధర్నా పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ, గతంలో ఉన్నటువంటి కేటాయింపుల మాదిరిగానే 100% యూజీ విద్యార్థినిలకు కేటాయించి అమ్మాయిలకు న్యాయం చేయాల్సిందిగా నిజాం కాలేజ్ ప్రిన్సిపాల్ వీఆర్వోఎఫ్ భీమా నాయక్ కు సబితా ఇంద్రారెడ్డి, తెలిపారు.

## సాంస్కృతిక ప్రదర్శనల ఎంపికలు



**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్ నందు ఈనెల 15న నిర్వహించే 78వ స్వాతంత్ర్య దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్ వేడుకలలో ప్రదర్శించే సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించే విధంగా ఉండేలా ఎంపిక చేసేందుకు గురువారం కొత్తగూడెం సిఈఆర్ క్లబ్ నందు ఎంపికల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఎంపికలకు కొత్తగూడెం పట్టణంలోని గల వివిధ పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివైపిఎంలు కే.శివకుమార్, జికే.కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, సేవ కొ ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, స్కౌట్స్ అండ్ గైడ్స్, వివిధ పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన పిఈటిలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సిర్పూర్ ఎమ్మెల్యే దృష్టికి ఏఎన్ఎమ్ల సమస్యలు

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**ఏఎన్ఎమ్ లను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని కోరుతూ సిర్పూర్ ఎమ్మెల్యే హరీశ్ బాబుకు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.సంఘం యూనియన్ ప్రధాన కార్యదర్శి పుణ్యవతి మాట్లాడుతూ.. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, హెల్త్ కార్డ్స్, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.



అక్షర విజేత

# ఆర్టీసీ బస్సులో వృద్ధురాలు మృతి



ఆస్పత్రికి వచ్చే క్రమంలో బస్సులోనే కన్నుమూత...

కొడుకులు పట్టించుకుంటే మా తల్లి బ్రతికేది.. వృద్ధురాలు కూతురు...

**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి**ఆర్టీసీ బస్సులో వృద్ధురాలు కన్నుమూసిన సంఘటన మహబూబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. వృద్ధురాలు కూతురు తెలిపిన వివరాల ప్రకారం... మావిండ్ల గౌరమ్మ (70) అనే వృద్ధురాలు ఆరోగ్య సమస్య నిమిత్తం తొర్రూరు ఆసుపత్రిలో చికిత్స తీసుకొనుటకు పెరికేడు గ్రామం నుండి రాయపర్తికి ఆటోలో వచ్చ అక్కడి నుండి తొర్రూరుకు ఆర్టీసీ బస్సు ఎక్కి తొర్రూరుకు వచ్చే క్రమంలో బస్సులోనే కన్ను మూసింది. అది గమనించిన తోటి ప్రయాణికులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా అంబులెన్స్ తొర్రూరు బస్టాండ్ కు చేరుకొని వృద్ధురాలని పట్టణంలోని సాయి మల్టీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందిందని డాక్టర్లు నిర్ధారించారు. అదేవిధంగా వృద్ధురాలకు ముగ్గురు కుమారులు ఒక కూతురు ఉన్నారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేయబడును

స్థానిక ఎస్సై నందికర్

**అక్షర విజేత వీపనగండ్ల:** వీపనగండ్ల మండల కేంద్రంలో



గురువారం నాడు స్థానిక ఎస్సై నందీకర్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందు,వెనకాల నెంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాలను సీట్ చేయబడుతుందని వాహనాదారులకు హెచ్చరిస్తున్నారు. ఇదే కాకుండా మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వాహన వినియోగదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, రైటర్ నర్సం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 23 మందికి 20,800/-వేల రూపాయలు జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట**సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 23, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా గురువారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 23 మందికి 20,800/-వేల రూపాయల జరిమాన విధించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# కొమురవెల్లి ఎమ్మార్వో చేతివాటం

ఇంటి స్థలాలకు కేటాయించిన భూమిని ఇతరులకు పట్టా చేసిన వైనం

**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం పోసాన్పల్లి గ్రామం గంగపుత్ర కుల సభ్యుల యొక్క ఆస్తి 192 సర్వే నంబర్లోని భూమిని ప్రభుత్వానికి ఇంటి స్థలాల కొరకు ఇచ్చిన సర్వే నెంబరు 192/ఎ/1 నుండి కొంత స్థలాన్ని ధరణి కరప్షన్ ద్వారా కొంతమంది రైతులకు పట్టా చేయించడం జరిగింది. పేదల ఇడ్ల స్థలాలను అక్రమంగా ఇతరులకు హక్కు కల్పించడం జరిగింది. కావున ఎమ్మార్వో పై వెంటనే చర్య తీసుకొని న్యాయం చేయాలని కోరుచున్నాము. ఇట్టి భూమి నీ జూలై 4 2024 రోజున ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కానీ మేము ఇచ్చిన గత వినతి పత్రం భూమి ఎవరికి పట్టా చేయవద్దని తెలిపారు. కానీ జూలై 6 2024 రోజున వీరి కనకయ్య నుండి కందూరి ఐలయ్యకు 10 గుంటలు భూమిని, జూలై 16 2024వ రోజున ఈర బిక్షపతి నుండి కందూరి ఐలయ్యకు 20 గుంటల భూమిని, జూలై 6 2024 నాడు ఈరీ బీరయ్య నుండి కందురి ఐలయ్యకు 10 గుంటలు భూమిని మొత్తం ఒక ఎకరం భూమిని మార్పిడి చేసినారు. గతంలో మేము అనేక సార్లు వినతి పత్రం ఎమ్మార్వో కు ఇచ్చినాము అయినను ఇట్టి భూమిని మార్పిడి చేసినారు. ప్రభుత్వము ఇంటి స్థలాలకు ఇచ్చిన భూమిని సంరక్షించాలని గ్రామస్తులు కోరారు.



Date: 04/07/2024

# కొమురవెల్లిలో పాడి రైతుల పాల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని బిజేపీ ధర్నా

**అక్షర విజేత, కొమురవెల్లి:** కొమురవెల్లి మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పాడి రైతుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించి, వారి యొక్క సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గురువారం రోజున ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బూరుగోజు నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం పాడి రైతుల బిల్లులు చెల్లించకుండా వారిని మోసం చేయడం జరిగింది. ఇపుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 8 నెలలు కావస్తున్న ఇప్పటివరకు ఈ ప్రభుత్వం కూడా బిల్లులు చెల్లించకుండా పాడి రైతుల బిల్లులు వారి సొంత పథకాలకు వాడుకుంటూ రైతులను ఇబ్బందికి గురిచేస్తూ సోద్యం చూస్తుంది అని విమర్శించడం జరిగింది. అలాగే పాడి పశువుల దాన రైతులకు సబ్సిడీపై ప్రభుత్వమే అందించి రైతులను ఆదుకోవాలని కోరుతూ అలాగే పశువులకు ఇన్స్యూరెన్స్, మండలంలోని అన్ని గ్రామాలలో పశువుల డాక్టర్ ను ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పాడి రైతులు బిజెపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తులకు రావాలి అంటే భయం..??

మండల కేంద్రంలో కరెంటు కోత..!!

పగలు కరెంటు కోతే... రాత్రి వేళలో కరెంటు కోతే..!!

ప్రతిరోజు లేనిపోని సాకులతో లైన్మెన్ ఎల్సీలు..!!

**అక్షర విజేత వీపనగండ్ల:** వీపనగండ్ల మండల కేంద్రంలో రోజురోజుకు కరెంటు కోత పెరుగుతుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. లేనిపోని సాకులతో లైన్మెన్ ఎల్సీలు తీసుకొని గ్రామ ప్రజల్ని అనేకమైన ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. లైన్మెన్ చేసే పొరపాట్ల వలన ప్రభుత్వంపై వేటుపడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్రామాలలో కరెంటు కోత ఉంటుందని ఊహించిన విధంగానే కరెంటు కోతకు గురైతుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు.అదేవిధంగా రోజురోజుకు కరెంటు కోత పెరుగుతుందని మండల కేంద్రంలో ప్రజలు గుసగుసలాడుతున్నారు.కాబట్టి విద్యుత్ ఉన్నత అధికారులు ఈ కరెంటు కోతను తగ్గించే విధంగా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నందుకే గ్రామాలలో కరెంటు కోత విద్యుత్ అధికారులు చేస్తున్నారని వివిధ గ్రామాల ప్రజలు చెప్పుకొస్తున్నారు.ఇలాగే కరెంటు కోత కొనసాగితే సబ్ స్టేషన్ ముందు ధర్నా చేపడతామని మండల ప్రజలు,వివిధ గ్రామ ప్రజలు అధికారులకు హెచ్చరిస్తున్నారు.




# దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

కాంగ్రెస్ చెప్పిన దళిత డిక్లరేషన్ ఏమైంది - శ్రీరాములు అందెల

**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం మండల హెడ్ క్వార్టర్ లో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర శాక పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీశైలం, ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, మహేశ్వరం మండల ఎమ్మార్వో,కి మెమోరాండంను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎలక్షన్ల ముందు దళిత డిక్లరేషన్ ప్రకటించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు దాన్ని విస్మరించారు అని అన్నారు. అలాగే రాష్ట్రంలో రోజు రోజుకి దళితులపై దాడులు పెరుగుతున్నాయని దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మాధవచారి , నాగిరెడ్డిపల్లి సర్పంచ్ మనోహర్, పులి ముక్త సర్పంచ్ శ్రీనివాస్, జి మాధవ్, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, బిజెపి మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# రీవెరిఫికేషన్ ద్వారా 73 లక్షల మొబైల్ కనెక్షన్లను రద్దు

**న్యూఢిల్లీ ఆగస్ట్ 8** టెలికామ్ కంపెనీలు రీవెరిఫికేషన్ ద్వారా 73 లక్షల మొబైల్ కనెక్షన్లను రద్దుచేసినట్లు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ లోక్ సభలో తెలిపారు. నకిలీ ఐడీలు లేదా అడ్రస్ లతో తప్పుడు కనెక్షన్లను పొందినవారిని గుర్తించేందుకు ఓ వ్యవస్థను రూపొందించారు.“ ఇప్పటి వరకు 81 లక్షల అనుమానిత మొబైళ్లను ‘డాట్’ గుర్తించింది. వాటిలో 73 లక్షల మొబైల్ కనెక్షన్లను రీవెరిఫికేషన్ లో గుర్తించి రద్దు చేశాం” అని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ లోక్ సభలో లిఖితపూర్వక సమాధానం ద్వారా తెలిపారు. నిర్ణీత పరిమితిని మించి కనెక్షన్లు ఉన్నవారిని కూడా గుర్తించి డిస్ కనెక్ట్ చేశారు.

# జల బిందెలతో జలాభిషేకం

**బొజ్జగూడెం మహిళల భక్తి పరవశం**

**నేడు నరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట ఉత్సవం**

అక్షరవిజేత కోదాడసూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం



బొజ్జగూడెం తండా గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి నూతన దేవాలయం విగ్రహ ప్రతిష్ట ఉత్సవం 7,8,9 తేదులల్లో అనగా బుధవారం, గురువారం శుక్రవారం లో జరుగుతుంది సందర్భంగా గ్రామ పెద్దలు,పిల్లలు,మహిళలు అందరు పాల్గొని జల బిందెలతో జలాభిషేకం చేశారు.

# ధర్మసమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా తాళ్ల నరేష్

అక్షర విజేత: చిగురుమామిడి:ధర్మసమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన తాళ్ల నరేష్ ను నియమించినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజినల్ ఇంచార్జ్ చిలువేరు శ్రీకాంత్ తెలిపారు.గురువారం జిల్లా కార్యాలయంలో జిల్లా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తాళ్ల నరేష్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షిరామ్ పోరాటాన్ని కొనసాగించే ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ మాత్రమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తొంబై శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల రాజ్యాధికారమే లక్ష్యంగా ధర్మ సమాజ్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు.తన పైన నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు విశారదాన్ మహారాజ్,రీజినల్ ఇంచార్జ్ చిలువేరు శ్రీకాంత్,జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.జిల్లాలో పార్టీ బలపేతం కోసం పనిచేస్తానని తెలిపారు.

# కుటుంబంలో ముగ్గురు మృతి

**ప్రేమ విఫలమై ఆత్మహత్య చేసుకున్న కొడుకు**

**కొడుకు మృతిని తట్టుకోలేక తండ్రి**

**కొడుకు భర్త మృతుని తట్టుకోలేక తల్లి మృతి**

అక్షర విజేత మల్యాల కొండగట్టుచేతికందొచ్చిన కొడుకు ప్రేమ విఫలమై ఆత్మహత్య చేసుకోవడంతో కొడుకు మృతిని జీర్ణించుకోలేక మనోవ్యేద కు గురై కాలం వెల్లదీస్తున్న తల్లిదండ్రులు నాలుగు నెలలు గడవకముందే స్వల్ప వ్యవధిలోని తండ్రి తల్లి మృతి చెందిన విచార సంఘటనతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకెళితే మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన వాకులాభరణం శ్రీనివాస్ మాజీ సర్పంచ్ రాజకీయాలలో మండల స్థాయి నాయకుడిగా మంచి పేరు ఉన్న వ్యక్తి ఇతనికి ఇద్దరు కుమారులు మొదటి కుమారుడు మణిదీప్(31) ఎంబీఏ పూర్తి చేసి వృత్తిరీత్యా హైదరాబాదులో ఉంటున్న సమయంలో ఒక అమ్మాయితో ఏర్పడ్డ ప్రేమ మనస్పర్ధలు రావడంతో విడిపోవడంతో మనోవేదనకు గురియి ఏప్రిల్ 9వ తేదీ మంగళవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.చేతికందొచ్చినప్పుడు మృతి చెందడంతో జీర్ణించుకోలేక మనోవ్యేదకు గురై ఆరోగ్యం క్షీణించడంతో 5 వ తేదీ సోమవారం శ్రీనివాస్ మృతి చెందాడు,కొడుకు మృతి తోనే తల్లడిల్లుతున్న తల్లి భర్త మృతి జీర్ణించుకోలేక ఆగస్టు 8వ తేదీ గురువారం మృతి చెందింది ఒకే కుటుంబంలో స్వల్ప వ్యవధిలో ముగ్గురు మరణించడంతో ఆ గ్రామంలో విషాద ఛాయాలనుకున్నాయి.



# టిఆర్ టీయుటీఎస్ పిఎస్ హెచ్ఎం పోస్టులు కల్పించాలి

**పి ఆర్ టి యు టీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కన్నయ్యగారి గోవర్ధన్ యాదవ్**

అక్షర విజేత మహేశ్వరంమహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల సభ్యత్వ నమోదు జిల్లా శాఖ అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్, మరియు మండల బాధ్యులు కంబాల రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన,అండెం ప్రతాపరెడ్డి, ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.పి ఆర్ టీ యూ టీ ఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు కన్నయ్య,గోవర్ధన్ యాదవ్, బాలపూర్ మండలంలో సభ్యత నమోదు జడ్పీహెచ్ఎస్ బాలపూర్పీస్ బాలపూర్మరియు మండలంలోని ప్రాథమిక సభ్యులతో సభ్యత్వం చేయించడం జరిగింది,కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి జిల్లా శాఖ అధ్యక్షులు కన్నయ్య, గోవర్ధన్ యాదవ్, మాట్లాడుతూ వచ్చే మాసంలో డీఎస్సీ ఉపాధ్యాయుల అపాయింట్మెంట్స్ ఇస్తున్న సందర్భంగా ప్రభుత్వాన్ని జిల్లా శాఖ పక్షాన ముందుగా రంగారెడ్డి జిల్లాలో రేష్నలైజేషన్ చేసి తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలల లో ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉన్నారు అట్టి ఉపాధ్యాయుల పోస్టులను విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న పాఠశాలలోకి పోస్టులను షిఫ్ట్ చేసినట్లయితే పేద విద్యార్థులకు చక్కటి విద్యను అందించడానికి అవకాశం ఉంటుంది కావున ప్రభుత్వం డీఎస్సీ అపాయింట్మెంట్స్ కన్న ముందే జిల్లాలో రేషనైజేషన్ చేయాలని జిల్లా శాఖ పక్షాన కోరడమైనది మరియు జీవో నెంబర్ 11, 12 సవరించి బిఈడి అర్హత కలిగిన ఉపాధ్యాయుల కు పిఎస్ హెచ్ఎం పోస్టు కల్పించాలని, మరియు పదివేల పిఎస్ హెచ్ఎం పోస్టులు ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి మరి అంతే కాకుండా ఫిట్మెంట్ 50% పిఆర్సి ఇవ్వాలి ,ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ వెంటనే క్లియర్ చేయాలని ఇప్పటికి పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను




వెంటనే ప్రకటించాలని జిల్లా శాఖ పక్షాన ప్రభుత్వాన్ని కోరినారు ప్రాథమిక పాఠశాలలో పాత పద్ధతిలో టైం టేబుల్ ను కొనసాగించాలి విద్యార్థులకు పాఠశాలలో 40 నిమిషాలు బోధన సమయం ఎక్కువగా కావడంతో విద్యార్థులు స్ట్రెస్ కు ఫీలవుతున్నారు గతంలో ఉదయము 9:00 నుండి సాయంత్రం 3. 35 నిమిషముల వరకు పాఠశాల సమయపాలన ఉండేది కానీ ఇప్పుడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4.15 నిమిషాల వరకు నడుపుతున్నారు కానీ విద్యార్థులు సాయంత్రం సమయంలో బాగా మానసికంగా శారీరకంగా స్ట్రెస్ కు గురై విద్యార్థులు నీరసపడుతున్నారు కావున ఇట్టి విషయాన్ని ప్రభుత్వం గ్రహించి విద్యార్థుల ఆరోగ్యం పై పడకుండా ప్రాథమిక పాఠశాలల సమయాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరినారు, ఇట్టి కార్యక్రమంలో, స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ రామానుజన్ రెడ్డి గారు మండల శాఖరాష్ట్ర బాధ్యులు చైతన్య కుమార్, బాలరాజు, సత్యనారాయణ, శ్రీనివాస్ శ్రీనివాస్ యాదవ్ బాలకృష్ణారెడ్డి రవికుమార్ భరత్ కుమార్,

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన..సుధాకర్ రెడ్డి

అక్షర విజేత ఎర్రుపాలెం:ఎర్రుపాలెం మండలంలో వివిధ గ్రామాలకు చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కృషితో మంజూరైన రూ.3, 70,000 చెక్కులను ఆయా గ్రామాల నాయకులు సమక్షంలో వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అడదండలుగా ఉంటుందటానికి నిదర్శనం మన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కని,వారి కృషితో మన మండలం ఒక మోడల్ మండలంగా తీర్చిదిద్దడానికి కంకణం కట్టుకున్నారని పేర్కొన్నారు.వివిధ గ్రామాల లబ్ధిదారులు గంట సైదులు మొ లుగుమాడు,వేమిరెడ్డి రామిరెడ్డి ఇ నగాలి,షేక్ చాంద్



బి ఇనగాలి, కొత్తపల్లి మరియమ్మ రామన్నపాలెం,షేక్ ఖదీజా మీనవోలు, వేమిరెడ్డి వెంకటరెడ్డి రాజుల దేవరపాడు,అంబటి పేరి రెడ్డి నారాయణపురం, పొట్టేటి జగన్మోహన్ రెడ్డి నారాయణపురం,ఆవులూరి రాజశేఖర్ రెడ్డి వెంకటాపురం వారు చెక్కులను అందుకున్నారు. కార్యక్రమంలోమండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారు నరసింహారావు,సీనియర్ నాయకులు అనుమోలు కృష్ణారావు,షేక్ జానీబాషా, దేవరకొండ రాజీవ్ గాంధీ, అనురాధ,యరమల వెంకటరెడ్డి,వెన్నపూస కృష్ణారెడ్డి, లక్కిరెడ్డి పుల్లారెడ్డి, ఆవులూరి నాగిరెడ్డి,సిద్ధారెడ్డి ,వై నాగిరెడ్డి, బొగ్గుల చిట్టి రెడ్డి, నందిగామ ప్రభాకర్,పి వెంకటేశ్వర్లు లబ్ధిదారులు తదితర నాయకులుపాల్గొన్నారు

# మీర్పేట్ మున్సిపల్ కార్యాలయంలో సర్వసభ సమావేశం

అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం సమావేశం మందిరంలో మేయర్ యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాధారణ సర్వసభ్య సమావేశం సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన, మాజీమంత్రి ,ప్రస్తుత మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి .ఈ సందర్భంగా సమావేశంలో సుమారు 20కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించుకోవడంతో పాటు సాధారణ పరిపాలన కోసం ఆయా వార్డులలో కార్పోరేటర్లు వారి వారి వార్డులలో అవసరమైన అభివృద్ధి పనులకు సంబంధించి అందజేసిన లేఖలను పరిగణనలోకి తీసుకొని రూపొందించిన అంశముల ప్రకారం చర్చించి అవే కాకుండా ఇంకా అభివృద్ధికి అవసరమైన పనులకు సంబంధించి, అత్యవసర పనుల గురించి చర్చించడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న మీర్ పెట్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి,ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్ రెడ్డి, కీసర గోవర్ధన్ రెడ్డి,చల్లా కవిత బాల రెడ్డి,గౌరవ కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నగరపాలక సంస్థ అధికారులు కమీషనర్ బి.చంద్రశేఖర్, యస్.ఈ ఆంజనేయ ప్రసాద్, డి.ఈ.ఈ వెంకన్న, ఏ.ఈ.ఈ శ్రీనివాసులు, మేనేజర్ శ్రీ చంద్రప్రకాష్, ఆర్.ఒ చంద్రశేఖర్ రెడ్డి,అకౌంట్స్ ఆఫీసర్ శ్రీమతి సుహాసిని, ఎలక్ట్రికల్,వాటర్ వర్క్స్,ఇరిగేషన్ మరియు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని విభాగాల రెగ్యులర్ అధికారులు ,ఔట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.




# అయ్యప్ప జొన్న అంబలి స్టాల్ ప్రారంభం...

అక్షర విజేత కోరుట్ల ప్రతినిధికోరుట్ల పట్టణ బొంబాయి దావాఖాన ప్రక్క సందులో రాగి అంబలి జొన్న అంబలి చల్లని మజ్జిగ తయారీ కేంద్రాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ జొన్న రాగి అంబలి ఆరోగ్యానికి చాలా మంచిదన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్



ఉపాధ్యక్షులు నయీమ్ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం మోర్తాడ్ లక్ష్మీనారాయణ మహమ్మద్ రహీం యూత్ కాంగ్రెస్ కోరుట్ల మండల అధ్యక్షులు అంజిరెడ్డి నాయకులు పోడేటి పాల్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ-,ఉపాధ్యాయులకు 50 శాతం ఫిట్మెంట్ తో 4 డీఏ ల మంజూరు జిఓ లను ఇప్పించాలి

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మెదక్ జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ**



**అక్షరవిజేత,పాపన్నపేట**ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి లో 50 శాతం ఫిట్మెంట్ కల్పిస్తూ, పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను తక్షణమే మంజూరు చేస్తూ జీవోలను విడుదల చేయాలని పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర పీఆర్ టీయూ 2024 సభ్యత్వ నమోదు పక్షోత్సవాల్లో భాగంగా గురువారం మెదక్-పాపన్నపేట మండల శాఖల ఆధ్వర్యంలో మండల పరిధిలోని పలు పాఠశాలలు ఎల్లాపూర్, మాచవరం, మక్తా భూపతిపూర్, కొంటూర్ రాచుపల్లి, కాజీ పల్లి, పాఠశాలలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మెదక్ జిల్లా పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులతో కల్సి స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంఘ పక్షాన అనేక రకాల ప్రాతినిధ్యం చేయడం వల్ల కొన్ని జి. ఓ లను సాధించామని తెలిపారు. గత పీఆర్సీ లో రెగ్యులర్ ఉద్యోగుల తో పాటుగా కాంట్రాక్ట్ ఉద్యోగులకూ ఫిట్మెంట్ వర్తించే విధంగా చేశామని రాబోయే రోజుల్లో కేజీబీవీ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు, నోషనల్ సర్వీసు సాధిస్తామని హామీ ఇచ్చారు. ప్రాథమిక పాఠశాల సమయం ఇంతకు ముందు ఉండే విధంగా ఉండాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే 50 శాతంతో పిఆర్సి ని ప్రకటించాలని, మిగిలిన నాలుగు డిఏలు కూడా ప్రభుత్వం జీవోలను విడుదల చేయాలని ఆయన కోరారు. సంఘం పటిష్ఠంగా ఉన్నప్పుడే ప్రభుత్వాన్ని కదిలించి ఏ సమస్యనైనా సాధించ గలుగతామన్నారు. అందుకే పి ఆర్ టి యు సంఘంలో ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని సుంకరి కృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్, రాఘవేందర్,జిల్లా నాయకులు సతీష్ గౌడ్, జనార్ధన్, రవీందర్ రెడ్డి, స్వామి, మండల బాధ్యులు జయవర్ధన్, వరలక్ష్మి, నాగరాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్రమ్ గౌడ్ మెదక్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇమ్మడి సంతోష్ కుమార్, శిరిగే చంద్రశేఖర్,రాష్ట్ర బాధ్యులు వేముల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# సాలిడ్ లిక్విడ్ వెస్ట్ మెనెంజ్ మెంట్ ఆఫ్ సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



**అక్షర విజేత సిద్దిపేట**సిద్దిపేట రూరల్ మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో గల సాలిడ్ లిక్విడ్ వెస్ట్ మెనెంజ్ మెంట్ ఆఫ్ సెంటర్ ను జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. టీ హబ్ ప్రతినిధి అక్షయ్ బృందానికీ ఈ సెంటర్ ఉద్దేశం గురించి అదికారులు వివరించారు. సిద్దిపేట జిల్లా మున్సిపాలిటీ ప్రతి ఇంటి నుండి రోజు ట్రాక్టర్ల లో తీసుకువచ్చిన ద్రవ వెస్ట్ పదార్థాలు ఎక్కువ మొత్తంలో ఇక్కడికి తీసుకొచ్చి ఆ వేస్టేజ్ నుండి ఎరువు తయారు చేసే విధానం, ప్లాస్టిక్ రిప్రాసిసింగ్ యూనిట్, ద్రవ వ్యర్థాల ద్వారా తయారయ్యే బయో-గ్యాస్ ప్లాంట్లను పరిశీలించారు. ఇక్కడ తయారైన ఎరువులను రైతులకు తక్కువ ధరకు అందజేస్తామని తెలిపారు. ఈ బయోగ్యాస్ ను సిలిండర్ ను బయట విక్రయించి ఆదాయాన్ని సమకూరుస్తున్నామని అధికారులు కలెక్టర్కు వివరించారు. అనంతరం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్ ని పరిశీలించారు. ఇక్కడ ఘన పదార్థాలు అన్నిటిని సిద్దిపేట మున్సిపాలిటీలోని ప్రతి ఇంటి నుండి సేకరించి వేరువేరుగా ఘనపదార్థాలను సంచులలో జమ చేస్తారు. ప్లాస్టిక్ వస్తువులు, సీసాలు, గ్లాసులు, మెడిసిన్ వ్యర్థాలు ఇలా అన్నిటినీ వేరుచేసి బస్తాల్లో నింపడం జరుగుతుందని వాటిని అమ్మడం ద్వారా కొద్ది మొత్తం లో ఆదాయం పోందుతున్నామని మున్సిపాలిటీ సిబ్బంది తెలిపారు. నూనె ప్యాకెట్, పాల ప్యాకెట్స్ ఇతర ప్యాకెట్లు అన్నిటిని ఒక బెండ లాగ చేసే ప్రాంతాన్ని పరిశీలించారు. వ్యర్థాలు సేకరణ ప్రాంతం యొక్క అయినా ఎంతో పరిశుభ్రంగా ఉంచేలా పనిచేస్తు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం న్ని విజయవంతం చేసినందుకు మున్సిపల్ సిబ్బందిని అభినందించారు. వీరి వెంట డిఆర్డిఏ పిడి జయదేవ్ ఆర్య, మెప్మా పీడీ హనుమంత్ రెడ్డి, సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ప్రేరణ, ఎఈ అవినాష్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నాగులబండ వద్దగల ఐటి టవర్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ ఐటి టవర్లో వివిధ సాఫ్ట్ వేర్ కంపెనీలు సిద్దిపేట మరియు చుట్టుపక్కల జిల్లాల నుండి విచ్చేసిన యువతి యువకులకు ఇక్కడ ట్రైనింగ్ ఇచ్చి వారికి ఉద్యోగం కల్పిస్తుందని ఐటీ టవర్ యాజమాన్యం కలెక్టర్కు తెలిపారు. టాస్క్ సాఫ్ట్వేర్ ట్రైనింగ్ సెంటర్లో యువతతో కాసేపు ముచ్చటించారు. మీరు జీవితంలో రాణించాలంటే సాఫ్ట్వేర్ ఉద్యోగమే కాదు ఎలాంటి రంగంలోనైనా ముఖ్యంగా కావాల్సింది స్కిల్ డెవలప్మెంట్ తప్పనిసరి మారుతున్న కాలంతో పాటు ప్రతి సాఫ్ట్వేర్ లో వస్తున్న నూతన వరవడులను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఫెసిలిటీస్ గూర్చి అడగగా ఐటి టవర్ ఆవరణలో రాజీవ్ రహదారి పైన రిక్వెస్ట్ బస్ స్టాప్ లో బస్సులు ఆపాలని కోరగా వెంటనే ఆర్టీసీ డిఎం ఫోన్ లో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాత్రి వేళల్లో ఇబ్బంది కలగకుండా రోడ్డుపై స్ట్రీట్ లైట్ అమర్చాలని కోరాగా కలెక్టర్ వాటికిసానుకూలంగా స్పందించారు. కలెక్టర్ వెంట టిఎస్ఐఐసీ డి ఈ జ్యోతి, టి - హబ్ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# సంత స్థలంపై కాంగ్రెస్ బారాస పోకడలు సరికాదు

**బిజెపి పట్టణ అధ్యక్షుడు కంచ ఆంజనేయులు**




**అక్షర విజేత, పెబ్బేరు:** పెబ్బేరు సంత స్థలంపై కాంగ్రెస్ మరియు బారాస నాయకులు ప్రవర్తిస్తున్న తీరుపై పట్టణ బిజెపి అధ్యక్షుడు కంచ ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. గురువారం విలేకరుల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇరు పార్టీలు సంత స్థలంపై రాజకీయం చేయకుండా మీ సొంత లాభాపేక్ష ఆశించకుండా పెబ్బేరు సంతపై వేల కుటుంబాలు ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. ఇది దృష్టిలో పెట్టుకొని సంత పై ఆధారపడిన కుటుంబాలకు జీవనాధారం దొరికే విధంగా ఆలోచన చేయాలని కోరారు. సంత స్థలంపై వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. బీ ఆర్ఎస్,కాంగ్రెస్ ఇరు పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వల్ల పురోగతి శూన్యం అని,మండల ప్రజలు సంత స్థలం ఉంటుందా పోతుందా అనే సందేహానికి వచ్చారని కావున స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరారు. సంత స్థలం మునిసిపాలిటీది కానప్పుడు ప్రతి వారం ఆరు లక్షల యాబై వేల రూపాయలు ఎందుకు చెల్లిస్తున్నారని ప్రశ్నించారు. మున్సిపాలిటీ అభివృద్ధి విషయానికి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు కావస్తున్న పెబ్బేరు మున్సిపాలిటీలో పరిశుభ్రత,రోడ్డు నిర్మాణ పనులు లాంటి కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి పెబ్బేరు మున్సిపాలిటీ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వారు కోరారు. కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు గౌని వేమారెడ్డి, వనపర్తి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ ,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్,ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ యాదవ్,ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు క్రాంతి కుమార్ నాయుడు,టౌన్ ఉపాధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి,బీజేవైఎం టౌన్ జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# అబ్లాపూర్ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**నియామక పత్రాలు అందజేత**

**అక్షరవిజేత,పాపన్నపేట** పాపన్నపేట మండల పరిధిలోని అబ్లాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. అధ్యక్షులుగా ముమ్మని సురేష్, ఉపాధ్యక్షులుగా ముమ్మని ఆగమయ్య, ప్రధాన కార్యదర్శిగా రాజబోయిన కుమార్, కార్యదర్శిగా ముమ్మని సాయిలు, క్యాషియర్ గా ముమ్మని శ్రీశైలం లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గానికి పాపన్నపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్ గురువారం నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బుడిమె సత్యనారాయణ ముదిరాజ్, యువజన సంఘం మండల అధ్యక్షుడు కిరణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి వెంకటేశం ముదిరాజ్, అబ్లాపూర్ గ్రామ ముదిరాజ్ నాయకులు దుర్గేష్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

# మత్స్యకారులకు రక్షణ కల్పించాలి.




**తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో జంతర్మంతర్ వద్ద దీక్ష.**

**చైర్మన్ ను కలసిన టిపిసిసి కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తుమ్మల గోపాల్ ముదిరాజ్.**

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** సముద్రంలోకి చేపలు పట్టడానికి వెళ్లే మత్స్యకారులకు రక్షణ కల్పించాలని కోరారు టిపిసిసి కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తుమ్మల గోపాల్ ముదిరాజ్..ఢిల్లీలో జరిగిన జంతర్ మంతర్ వద్ద మత్స్యకారులకు రక్షణ లేదని మరియు ఎటువంటి ఫండింగ్ కేటాయించకపోవడం వల్ల మరియు గత 15 ,20 రోజుల మధ్యలో కేరళ తమిళనాడు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లి చేపల వేటకు శ్రీలంక బార్డర్ లోకి వెళ్లినందుకు అరెస్టు చేసిన శ్రీలంక ప్రభుత్వం దీనిపై రాహుల్ గాంధీ మోడీకి విన్నవించిన పట్టించుకోకపోవడం వల్ల జాతీయ ఫిషర్ మెన్ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్స్టాంగ్ ఫెర్నాడోజ్ టిఎన్ ప్రతాపం మాజీ ఎంపీ అదేవిధంగా తెలంగాణ జిహెచ్ హనుమంతరావు మాజీ ఎంపీ ఈరోజు(గురువారం)8 తారీకు 8వ నెల 2024 సంవత్సరం జంతర్మంతర్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ శ్రీ మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో టిపిసిసి కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తుమ్మల గోపాల్ ముదిరాజ్,సెకరెటరీ గంగనమని సత్తయ్య,రాష్ట్ర జిల్లాల చైర్మన్లు,మరియు కార్యదర్శులు పాల్గొన్నారు...



# రాష్ట్ర ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా.రవీంద్ర నాయక్, ఆకస్మికంగా తనిఖీ

(అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో) :మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, సుచిత్ర, కొంపల్లి రోడ్డులోని పైప్‌లైన్ రోడ్డులో ఉన్న మీడియోన్ అనే ప్రైవేట్ ఆసుపత్రిని



తెలంగాణ రాష్ట్ర ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా.రవీంద్ర నాయక్, ఆకస్మికంగా సందర్శించారు. ప్రైవేట్ హెల్త్‌కేర్ సంస్థలపై ఆయన చేసిన సమీక్షలో భాగంగా ఈ ఆకస్మిక తనిఖీ జరిగింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామితో కలసి రోగనిర్ధారణ సేవలు, ఔట్ పేషెంట్ ఎమర్జెన్సీ వార్డులు, లేబొరేటరీ ప్రమాణాలు, రోగి హక్కుల, ఫిర్యాదు ఫారమ్‌లు, అందించిన ఆరోగ్య సేవల జాబితా నాణ్యత, లైసెన్స్, అక్రిడిటేషన్ ఫైర్ సర్టిఫికేషన్‌తో సహా భద్రత, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ మరియు నాణ్యత రోగి భద్రత కోసం ఆసుపత్రి నమోదు అంశాలను తనికీ చేశారు.ఆసుపత్రి యాజమాన్యాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ఖచ్చితంగా పాటించడంపై డాక్టర్ రవీందర్ నాయక్ సూచనలు అందించారు. ప్రభుత్వ ప్రైవేట్ హెల్త్‌కేర్ సౌకర్యాలు నాణ్యతతో కూడిన ఉన్నత ప్రమాణాలను నిర్వహించేలా ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఆయన అన్నారు. మధ్యతరగతి దిగువ – ఆదాయ కుటుంబాలకు చెందిన రోగులను ఆదుకోవాలని, వారి ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా మెరుగైన వైద్యం అందుబాటులో ఉండేలా చూడాలని ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాన్ని ఆయన ఆదేశించారు.

# హర్ ఘర్ తిరంగా ర్యాలీని జయప్రదం చేయాలి

అక్షర విజేత సిద్దిపేటబీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నీలం దినేష్



కుమార్ ఆధ్వర్యంలో యువమోర్చ జిల్లా పదాధికారుల సమావేశంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీలను విజయవంతం చేయాలని బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా పదాధికారులు, బీజేవైఎం జిల్లా ప్రోగ్రామ్ ఇంచార్జి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కర్నాటి శ్రీకాంత్ గౌడ్, అధికార ప్రతినిధి దూలం వెంకట్ గౌడ్ పాల్గొన్నారు.

# నిరసనల మధ్య లోక్ సభలో వక్ఫ్ సవరణ బిల్లు

న్యూఢిల్లీ ఆగష్టు 8 కేంద్ర ప్రభుత్వం నేడు లోక్ సభలో వక్ఫ్(సవరణ) బిల్లును నిరసనల మధ్య ప్రవేశపెట్టింది. ఈ బిల్లు 1995 చట్టంలో గణనీయమైన మార్పులకు తావిచ్చింది. వక్ఫ్ బోర్డులో మహిళలను చేర్చింది. వక్ఫ్ ఆస్తి ప్రకటించడానికి ముందు భూమి వెరిఫికేషన్ తప్పనిసరి చేసింది. కాగా ముస్లిం పర్సనల్ లా బోర్డ్(ఏఐఎంపిఎల్ బి) దీనిని సమ్మతించబోమని ప్రకటించింది. 'ఇండియా' కూటమికి చెందిన పార్టీలు కూడా వక్ఫ్ చట్టంలో మార్పులను వ్యతిరేకించాయి.ఈ కొత్త బిల్లు ప్రకారం 'జిల్లా కలెక్టర్లకు' కొన్ని అధికారాలను కల్పించారు. దాని ప్రకారం వక్ఫ్ చట్టం కు సంబంధించిన వివాదాలను పరిష్కరించే అధికారాలు కలెక్టరుకు కల్పించారు.ముసాయిదా బిల్లు లో 'వక్ఫ్' పదాన్ని 'యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్ మెంట్, ఎంపవర్ మెంట్, ఎఫిసియన్సీ అండ్ డెవలప్ మెంట్' అని మార్చారు.

# ప్రభుత్వ భూములను పరిరక్షించాలి:కలెక్టర్ శశాంక.

అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:లేఅవుట్ రూల్స్ రెగ్యులరైజేషన్, 2020 – అన్ని %ఖూదీ%లలో %వా=వా% అప్లికేషన్‌ల ప్రాసెసింగ్ పై జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ %+.వా.వీం.చీశీ.131, వీూడఖణ (గా%3) డిపార్ట్‌మెంట్ %స్.31.08.2020 2. +.వా.వీం.చీశీ.135, వీూడఖణ (గా%3) డిపార్ట్‌మెంట్ %స్%.16.09.2020 ప్రభుత్వ ఉత్తర్వులలో పేర్కొన్న విధంగా క్రమబద్ధీకరణ ఛార్జీల చెల్లింపుపై అనధికారిక ప్లాట్లు/ లేఅవుట్‌ల క్రమబద్ధీకరణ కోసం జారీ చేసిన విధానం పై మున్సిపల్ అధికారులతో చర్చించారు. %వా=వా% అప్లికేషన్ ప్రక్రియను సరళీకృతం చేయడానికి, క్రమబద్ధీకరించడానికి %జ++% ద్వారా పారదర్శక ఆన్‌లైన్ సాధనం రూపొందించాలన్నారు.ప్రభుత్వ భూములు మొదలైన వాటిలో ప్లాట్లు / లేఅవుట్‌ల క్రమబద్ధీకరణ మార్గదర్శకాలు పైన మున్సిపల్ అధికారులు,రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు సమిష్టిగా కార్యచరణ రూపొందించుకోని పని చేయాలన్నారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న లేఅవుట్ల క్రమబద్ధీకరణ మున్సిపల్ కమీషన్లరకు, మున్సిపల్ పరిధిలో లేనివి జిల్లా కలెక్టర్ పరిధిలోకి వస్తాయన్నారు.ఎల్ఆర్ఎస్ లో ప్లాట్ క్రమబద్ధీకరణకు మూడు స్థాయిల పరిశీలనలు చేయాలన్నారు.అందులో భాగంగా లేఅవుట్ క్రమబద్ధీకరణకు కావాల్సివి నాలుగు అంచెలు ఉంటాయన్నారు.స్థాయి–



ఓ:సిజిఎస్,ద్వారా సిస్టమ్ బేసుడు ఫిల్టరైజేషన్, లెవెల్–1: మల్టీడిసిప్లినరీ టీమ్‌ల ద్వారా ఫీల్డ్ వెరిఫికేషన్, స్థాయి–2: %జూూ/ూూ% (సెక్షన్ హెడ్) / %ణూూ%, స్థాయి–3:మున్సిపల్ కమీషనర్,వైస్ ఛాన్స్ లర్,అర్బన్ డవలప్ మెంట్ అథారిటీ,కలెక్టర్ లోకల్ బాడీస్ ద్వారా ఆమోదించబడుతాయని తెలిపారు.ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రెవెన్యూ,ఇరిగేషన్,మున్సిపల్ అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, భూపాల్ రెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, ఆర్డీఓలు సూరజ్ కుమార్, అనంత రెడ్డి, వెంకట్ రెడ్డి, సాయిరాం,వేణుమాధవ్,తహశీల్దారులు,ఇరిగేషన్ అధికారులు,మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

# ఉచిత విద్య వైద్యం పేదల దరిచేరాలి

**ఖర్చైన మొత్తాన్ని రిలీఫ్ ఫండ్ రూపంలో పేదలకు మంజూరు చేయాలి**

**కార్పొరేట్ స్థాయి విద్య వైద్యంపై ప్రభుత్వ నియంత్రణ అవసరం**

**సీఎం రిలీఫ్ ఫండ్ పేదవర్గాలకు ఆసరా**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**రూ.53.34లక్షల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే**

అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం: ఉచిత విద్య వైద్యం అందుబాటులోకి వచ్చినప్పుడే పేదలకు మేలు జరుగుతుందని పాలకులు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కంటితుడుపు మాత్రమేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో 177 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.53.34లక్షల విలువచేసే చెక్కులను గురువారం పట్టణంలోని 'శేషగిరిభవన్'లో జరిగిన కార్యక్రమంలో అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ విద్య వైద్యం ప్రజలకు ప్రాధమిక హక్కని వీటిని ఉచితంగా అందించాల్సిన భాద్యత పాలకులపై ఉంటుందన్నారు. ప్రభుత్వ వైద్యశాలలు విద్యాసంస్థల్లో సరైన సౌకర్యాలు వసతులు లేనికారణంగానే పేద వర్గాలు కార్పొరేట్ సంస్థలను ఆశ్రయించి నష్టపోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేస్తేనే



పేదలకు సరైన న్యాయం జరుగుతుందని ఆ వైపుగా ప్రభుత్వం అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేట్ ఆస్పత్రులు విద్య సంస్థలపై ప్రభుత్వ నియంత్రణ అవసరమని దోపిడీకి గురవుతున్న ఈ సంస్థల నుంచి ప్రజలను ప్రధానంగా పెదలను కాపాడాల్సిన అవసరం ఉందని పాలకులపై ఉందన్నారు. రిలీఫ్ ఫండ్ మంజూరులో కటాఫ్ విధానం కాకుండా ఖర్చైనా మొత్తాన్ని మంజూరు చేసేవిధంగా ప్రభుత్వంపై వత్తిడి చేస్తున్నట్లు తెలిపారు. మంజూరైన చేసిన సీఎం రిలీఫ్ సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, సొసైటీ చైర్మన్ మండే వీర హన్మంతరావు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, భూక్యా దస్రు, కందుల భాస్కర్, కుమారి హన్మంతరావు, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, నూనావత్ గోవిందు, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, గొనె మని, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న స్వచ్ఛత -పచ్చదనం.

**వీధి కుక్కలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి.**

**మండల అభివృద్ధి అధికారి ఆదేశాలు.**

అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:గ్రామాలను స్వచ్ఛత–పచ్చదనం కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా గురువారం కేశంపేట మండలంలోని అల్వాల,కొత్తపేటలో గ్రామాల్లో మండల అభివృద్ధి అధికారి రవిచంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు,కార్యదర్శులు నిర్వహించారు.ముందుగా గ్రామాల్లో మురికి కాలువలలో నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు గాను ఆయిల్ బాల్స్ తో పాటు డీలర్ కెమికల్స్ ను పిచికారీ చేయడం జరిగిందన్నారు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి జ్వరం సర్వేను నిర్వహించడం జరిగింది.పశుసంవర్ధక శాఖ మరియు గ్రామపంచాయతీ ద్వారా కుక్కలపై సర్వే నిర్వహించామన్నారు.అనంతరం పాఠశాలల్లో వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై,పరిశుభ్రత,పచ్చదనం మొదలైన వాటిపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల అభివృద్ధి శాఖ అధికారి మాట్లాడుతూ,,, వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ఇందుకోసం అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.గ్రామాల్లో కచ్చితంగా వీరిముక్కల సర్వే నిర్వహించి, వాటి బారిన పడకుండా ప్రజలను కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అందరూ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,ఆశ వర్కర్లు,స్వయం సహాయక మహిళలు పాల్గొనడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి మనోహర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, మండల ప్రభుత్వ ఆరోగ్యశాఖ అధికారి నికిత,ప్రజాసంమర్థక శాఖ అధికారి నివేదిత,ఏపీవో అజీజ్,మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి జగన్ పాల్గొన్నారు...



# పాతూరు గ్రామాన్ని సందర్శించిన మార్కుక్ ఎస్ఐ దామోదం

## ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకుప్రజలు సహకరించాలి సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలిగంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు అని ఎస్ఐ దామోదర్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూపోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గ్రామాలను సందర్శించడం జరుగుతుందన్నారు.గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీయడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని 24 గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో మరియు ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని తెలిపారు. గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళు ఫోన్ చేస్తారు, ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ పర్సనల్ డాటా ను షేర్ చేయవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హైల్ప్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు డిపార్ట్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ గా బాసు హనుమంతు నాయుడు?



అక్షర విజేత గద్వాల్ టౌన్

రెండు మూడు రోజుల్లో అధిష్టానం అధికారంగా ప్రకటించే ఛాన్స్. జోష్ లో పార్టీ కార్యకర్తలుతెలంగాణ రాష్ట్రంలో అధికారం మార్పిడి జరిగి కేసీఆర్ నుండి రేవంత్ రెడ్డికి అధికారం చేజిక్కాక రాజకీయ వలసలు పెరిగాయి.గద్వాలలో బిఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచిన బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు.ఆయన ఎమ్మెల్యేతో పాటు గద్వాల బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగారు.బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కాంగ్రెస్ లో చేరికతో గద్వాల బిఆర్ఎస్ ను నడిపించేదెవరని గద్వాలలో జోరుగా చర్చ కొనసాగుతుంది.. గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి పార్టీ వీడినా ముఖ్యమైన నేతలు,ఉద్యమకారులు బిఆర్ఎస్ లోనే కొనసాగాలని నిర్ణయించుకున్నారు. అందులో బాసు హనుమంతు నాయుడు,నాగర్ దొడ్డి వెంకట్రాములు,మోనేష్,మారోజు లాంటి ఉద్యమ నాయకులు బిఆర్ఎస్ లోనే కొనసాగుతున్నారు.మాజీ షాట్స్ చైర్మన్ ఆంజనేయ గౌడ్,కురువ విజయ్ కుమార్ లాంటి ముఖ్య నేతలు పార్టీ బలోపేతం కోసం తీవ్రంగా పని చేస్తున్నారు.తెలంగాణ ఉద్యమ సందర్భంలో కేసీఆర్ పిలుపులో భాగంగా తెలంగాణ సాధనే లక్ష్యంగా 2009లో కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన బాసు హనుమంతు నాయుడు ప్రస్తుతం గద్వాల బిఆర్ఎస్ కు కీలక నాయకుడిగా మారారు.దాదాపు దశాబ్దన్నర కాలంగా బిఆర్ఎస్ కు ఒక ధృడమైన నాయకునిగా తయారై ప్రజలకు అండగా నిలిచారు.ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా పేరుగాంచిన బలహీన వర్గాల నాయకుడు మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడి కుటుంబ సభ్యుడిగా బాసు హనుమంతు నాయుడు గద్వాల నియోజకవర్గంలో అందరికి సుపరిచితుడే....భీముడి రాజకీయ వారసత్వాన్ని అందుకోవటమే కాకుండా దాన్ని మరింత పెంచి పెద్ద చేసిన గొప్ప బహుజన బిడ్డ బాసు హనుమంతు నాయుడు.రెండు పర్యాయాలు తన భార్య బాసు శ్యామలని అత్యదిక మెజారిటీతో గట్టు మండల జడ్పిటిసిగా గెలిపించుకున్నారు. హనుమంతు నాయుడు గట్టు మండలం బల్గేర సర్పంచుగా కొనసాగారు.వీటన్నింటిని పార్టీ పెద్దలు ఆలోచించి బాసు హనుమంతు నాయుడుకు గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ ప్రకటించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది...రెండు మూడు రోజుల్లో పార్టీ అధిష్టానం అధికారంగా ప్రకటించనుంది...

# నాదర్ గుల్ కాసువాగు రైతులకు అండగా కే ఎల్ ఆర్



అక్షర విజేత మహేశ్వరంఇందిరాగాంధీ కాలంలో భూమిలేని పేదలకు పంచిన భూములను తిరిగి అర్హులైన వారికే పంచుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ప్రగతిభవన్లో మాజీ ఎమ్మెల్యే కిచెన్న గారి లక్ష్మారెడ్డి, ఆధ్వర్యంలో నాదర్గుల్ కస్రా రైతులు డిప్యూటీ సీఎంను కలిసి విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ కాలంలో తమకు సంక్రమించిన అసైన్డ్ భూములను.. తప్పుడు జిపిఏలు, కోర్టు ఉత్తర్వుల ద్వారా తమ భూములు కాజేసేందుకు కొందరు ప్రైవేటు వ్యక్తులు ప్రయత్నం చేస్తున్నారని రైతులు డిప్యూటీ సీఎంకు వివరించారు. తప్పుడు పత్రాలతో బలవంతంగా భూముల నుంచి తమను ఖాళీ చేయించాలని ప్రైవేట్ వ్యక్తులు ప్రయత్నించగా మా విజ్ఞప్తి మేరకు నాటి సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ తర్వాత ప్రైవేట్ వ్యక్తులు కొందరు అధికారులు, పోలీసుల సాయంతో తమను భూమి నుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని వెయ్యి కుటుంబాలు ఈ భూమిపై ఆధారపడి ఉన్నాయని డిప్యూటీ సీఎంకు వివరించారు. బాధితులం అంతా నిరుపేదలము ఎస్సీ ఎస్టీ, బీసీ వర్గాలకు చెందినవారాము, హైకోర్టు, సుప్రీంకోర్టులకు తిరిగే శక్తులు తమ వద్ద లేవని డిప్యూటీ సీఎంకు వివరించారు. కాగా బాధితుల విజ్ఞప్తిని విన్న తర్వాత డిప్యూటీ సీఎం స్పందిస్తూ పేదల భూములు పేదలకే చెందాలి, మీ వద్ద ఉన్న సమాచారం రాతపూర్వకంగా ఇవ్వండి, మీరు ఇచ్చిన సమాచారం ఆధారంగా సంబంధిత అధికారులకు లేఖ రాసి ప్రక్రియ ప్రారంభిస్తారని హామీ ఇచ్చారు. సమంత శాఖ మంత్రులు, ఉన్నతా ధికారులతో మాట్లాడి ప్రభుత్వపరంగా ఏం చేయాలో ఆ పనులు చేస్తానని భరోసా ఇచ్చారు.

# రామకోటి రామరాజును ఆహ్వానించిన అంజయ్య స్వామి



అక్షర విజేత గజ్వేల్ : శుక్రవారం జరిగే లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం యాదగిరిగుట్ట మండలం కైలాసపురం (కాచారం)లో ఎల్లమ్మ తల్లి దేవాలయంలో అంగరంగ వైభవంగా జరిగే కల్యాణ ఆహ్వాన పత్రాన్ని ఆలయ నిర్వాహకులు ఆధ్యాత్మిక వెత్త వంగపల్లి అంజయ్య స్వామి గురువారం గజ్వేల్ వచ్చి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు ప్రత్యేక ఆహ్వాన పత్రాన్ని అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ వంగపల్లి అంజయ్య ఆధ్యాత్మిక కార్యక్రమాలు అమోగమన్నారు. భవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నారు.

# బాలింత, శిశువుకు రోడ్డుపైనే వైద్యం చేసిన వైద్యులు

భద్రాద్రి కొత్తగూడెంకొత్తగూడెం పట్టణం రామవరం మాతా శిశు ఆసుపత్రికి బాలింత ఆటోలో రోజుల శిశువు తో వెళ్లింది. కొత్తగూడెం లో కురుస్తున్న భారీ వర్షం కారణంగా మాతా శిశు ఆసుపత్రికి వెళ్లే దారి భారీ వరద కారణంగా ఆసుపత్రికి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ఆసుపత్రి ఆర్ ఎం ఓ వీరబాబు ఆటో దగ్గరకు వెళ్లి వర్షంలోనే తల్లి బిడ్డకు వైద్యం చేశారు. కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన మాతా శిశు ఆసుపత్రికి అత్యవసర పరిస్థితుల్లో భారీ వర్షం వెళ్లే పరిస్థితి లేకపోవడంతో బాలింతలు, గర్భిణీ లు, శిశువు లు, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పరిస్థితి నెలకొంటే ఏంటి పరిస్థితి అని బాధితులు ఆగ్రహిస్తున్నారు. భారీ వర్షాల నేపద్యంలో ఆసుపత్రి వర్గాలు, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పాలేరు నుంచి సాగు నీరు విడుద చేసిన మంత్రి పొంగులేటి

ఖమ్మంఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు వద్ద పాలేరు రిజర్వాయర్ నుండి లెఫ్ట్ మెయిన్ కెనాల్ రెండో జోన్ కు 500 క్యూసెక్కుల సాగునీటిని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతు ఒకేసారి జిల్లాలో రెండు పంటలకు సాగునీరు అందించేందుకు వరుణ దేవుడు సహితం సహకరించడన్నారు.కృష్ణమ్మ జలాలతో లక్షా డెబ్బై వేల ఎకరాల భూములకు సాగునీరు అందించే అవకాశం వచ్చిందన్నారు.

# నాగార్జున సాగర్ కి కొనసాగుతున్న వరద

నల్గొండ నాగార్జునసాగర్ కు వరద కొనసాగుతోంది. పద్నాలుగు క్రస్టు గేట్లు 10 ఫీట్ల మేర ఎత్తి దిగువ ప్రాంతానికి నీటిని విడుదల చేస్తున్నారు. ఇన్ ఫ్లో :- 3,74,309 క్యూసెక్కులు. ఔట్ ఫ్లో : 2,73,370 క్యూసెక్కులు. పూర్తి స్థాయి నీటి మట్టం :- 590 అడుగులు. ( 312 టీఎంసీలు ) ప్రస్తుత నీటి మట్టం :- 585.40 అడుగులు ( 298.5890టీఎంసీలు )